తా॥ ఓయీ! బ్రాహ్మణుఁడా నీ వెందుకు దుఃఖపడుచు భూమిని దిరుగుచున్నావు. ఆవృత్తాంతమంతయును నావినవలెనని కోరిక కలదు గాన నాకుఁ జెప్పవలెనని భగవంతుఁడగు నా బ్రాహ్మణుఁడు అడిగెను.

బ్రాహ్మణః॥ శ్లో॥ బ్రాహ్మణోఽతిదరిద్రో౽హం భిక్షార్థం వై భ్రమే మహీం।
ఉపాయం యదిజానాసి కృపయా కథయ ప్రభో॥

తా॥ ఓయీ! మహానుభావా! నేను బ్రాహ్మణుఁడను మిక్కిలి దరిద్రుఁడను. భిక్షునిమిత్తము భూమిని దిరుగుచున్నాను. నా దారిద్ర్యము పోగొట్టు నుపాయము తమకుఁ దెలిసియున్నయెడల దయచేతఁ జెప్పుమని యాబ్రాహ్మణుఁడు భగవంతుని అడిగెను.

వృద్ధబ్రాహ్మణః॥ శ్లో॥ సత్యనారాయణో విష్ణు ర్వాంఛితార్థఫలప్రదః।
తస్యత్వం పూజనం విప్ర కురుష్వ వ్రతముత్తమమ్॥

తా॥ కోరిన కోరికనిచ్చు సత్యనారాయణుఁడను పేరుగల విష్ణుమూర్తి యొక్క పూజను నీవు జేయుము

శ్లో॥ యత్కృత్వా సర్వదుఃఖేభ్యో ముక్తో భవతి మానవః॥

తా॥ ఈ వ్రతమును జేసిన మనుజుఁడు సమస్త దుఃఖములనుండి విడువఁబడును.

శ్లో॥ విధానం చ వ్రతస్యాస్య విప్రాయాభాష్య యత్నతః।
సత్యనారాయణో వృద్ధ స్తత్రైవాంతరధీయత॥

తా॥ ఆవృద్ధరూపుఁడగు సత్యనారాయణమూర్తి యాబ్రాహ్మణునితో వ్రతవిధిని లెస్సగా చెప్పి యచ్చటనే కనపడకపోయెను.

శ్లో॥ తద్వ్రతం శ్వః కరిష్యామి యదుక్తం బ్రాహ్మణేన వై।
ఇతిసంచింత్య విప్రో౽సౌ రాత్రౌ నిద్రాం నలబ్ధవాన్॥

తా॥ పిమ్మట ఆవృద్ధబ్రాహ్మణునిచే జెప్పఁబడిన యావ్రతమును చేయుటకు నిశ్చయించినవాడై యాబ్రాహ్మణుఁడు ఆరాత్రియందు నిద్రనుకూడా బొందక యుండెను.

శ్లో॥ తతః ప్రాతస్సముత్థాయ సత్యనారాయణవ్రతం ।
కరిష్యఇతిసంకల్ప్య భిక్షార్థమగమద్ద్విజః॥

తా॥ తెల్లవారిన తరువాత ఉదయకాలంబున లేచినవాఁడై సత్యనారాయణ వ్రతమును జేయఁగలనని సంకల్పమును జేసినవాఁడై భిక్షాటన నిమిత్తము బయలు వెడలెను.

శ్లో॥ ఏకస్మిన్దివసేవిప్రః ప్రచురంద్రవ్యమాప్తవాన్ ।
తేనైవబంధుభిస్సార్థం సత్యస్యవ్రతమాచరేత్॥

తా॥ ఆబ్రాహ్మణుఁడు యాసత్యవ్రత మహిమచే ఆదినమందే విస్తారమయిన ద్రవ్యమును సంపాదించినవాఁడై యాద్రవ్యముచేతనే సత్యనారాయణదేవుని యొక్క వ్రతమును బంధువులతోఁకూడా కూడుకొనిన వాఁడై చేసెను.

శ్లో॥ సర్వదుఃఖవినిర్ముక్త స్సర్వసంపత్సమన్వితః ।
బభూవసద్విజశ్రేష్ఠో వ్రతస్యాస్యప్రభావతః॥

తా॥ ఆబ్రాహ్మణశ్రేష్ఠుఁడు సత్యవ్రత మహిమచే సమస్త దుఃఖములనుండి విడువఁబడినవాఁడై సమస్తసంపత్తులు గలవాఁడై యుండెను.

శ్లో॥ తతఃప్రభృతికాలంచ మాసిమాసివ్రతంకృతమ్॥

తా॥ ఆబ్రాహ్మణుఁడు అది మొదలుకొని ప్రతిమాసమందు సత్యవ్రతమును చేసినవాఁడాయెను.

శ్లో॥ ఏవంనారాయణస్యేదం వ్రతంకృత్వాద్విజోత్తమః ।
సర్వపాపవినిర్ముక్తో దుర్లభంమోక్షమాప్తవాన్॥

తా॥ ఆ బ్రాహ్మణశ్రేష్ఠుఁడు కల్పోక్తవిధిగా యీవ్రతమును జేసి సర్వపాపములనుండి విముక్తిని బొందినవాఁడై పొందశక్యము గాని మోక్షమును బొందిన వాఁడాయెను.

శ్లో॥ వ్రతమస్యయదావిప్రః పృథివ్యాంసంకరిష్యతి ।
తదైవసర్వదుఃఖంచ మనుజస్యవినశ్యతి॥

తా॥ ఈ వ్రతముభూమియందు యేమనుష్యుఁడు యెప్పుడుచేయునో అప్పుడే సమస్త దుఃఖములు ఆమనుష్యుని విడిచిపోవును.

శ్లో॥ ఏవంనారాయణేనోక్తం నారదాయమహాత్మనే ।
మయాతత్కథితంవిప్రాః కిమన్యత్కథయామివః॥

తా॥ ఈ ప్రకారము నారదమునికొఱకు విష్ణుమూర్తిచేత నీవ్రతమహిమ యావత్తు జెప్పఁబడెను దానిని మీకుఁ జెప్పితిని. ఓశౌనకాదులారా! ఇంకామీకు దేనిని జెప్పవలెనో అడగండి.

ఋషయః శ్లో॥ తస్మాద్విప్రాచ్ఛ్రుతం కేన పృథివ్యాంచరితంమునే।
తత్సర్వంశ్రోతుమిచ్ఛామ శ్రద్ధాఽస్మాకంప్రజాయతే॥

తా॥ ఓయి సూతమహాముసీ! ఆబ్రాహ్మణునివలన విని యీలోక మందు యెవనిచేత చేయఁబడినదో దానిని సవిస్తరముగా చెప్పవలెను. ఆవృత్తాంతమంతయు మాకు వినవలెనని కోరికగలిగియుండెను.

సూతః॥ శ్లో॥ శృణుధ్వంమునయస్సర్వే వ్రతం కేనకృతంభువిః ।
ఏకదాసద్విజవరో యథావిభవవిస్తరైః ।
బంధుభిస్స్వజనైస్సార్థం వ్రతంకర్తుంసముద్యతః॥

తా॥ ఓ మునులారా। ఈ వ్రతము ఆ బ్రాహ్మణునివలన విని యెవనిచేత చేయఁబడినదో దానిని జెప్పెదను వినుఁడు ఆబ్రాహ్మణుఁడు ఒకానొకప్పుడు తన సంపత్తుకుఁ దగినట్లుగా బంధువులతోను, స్వజనులతోను, కూడుకొని యీ వ్రతమును చేయుటకు ప్రారంభించెను.

శ్లో॥ ఏతస్మింనన్తర కాలే కాష్ఠక్రేతాసమాగతః।
బహిఃకాష్ఠానిసంస్థాప్య విప్రస్యగృహమాయయ॥

తా। ఆ బ్రాహ్మణుఁడు వ్రతముచేయు కాలమందు ఒకానొక కట్టెలమ్మువాడు వచ్చి కట్టెలను వెలుపలనుంచి యీబ్రాహ్మణియొక్క గృహములోనికి వెళ్ళినవాఁడాయెను.

శ్లో॥ తృష్ణయాపీడితాత్మాచ దృష్ట్వావిప్రంకృతవ్రతం।
ప్రణిపత్యద్విజంప్రాహ కిమిదంక్రియతేత్వతా ।
కృతేకింఫలమాప్నోతి విస్తరాద్వదమేప్రభో॥

తా॥ ఆకట్టెలమ్మువాడు దాహముగలవాఁడై వ్రతముచేయు చున్న యీబ్రాహ్మణుని జూచి నమస్కరించినవాడై యిదియేమి

యీ వ్రతమును జేసినయెడల యేమి ఫలమును బొందుదురు. సవిస్తరముగ నాకు జెప్పుడని యా బ్రాహ్మణుని నడిగెను,

విప్రః॥ శ్లో॥ సత్యనారాయణస్యేదం వ్రతంసర్వేప్సితప్రదం !
తస్యప్రిపూజనేసర్వం ధనధాన్యాదికంమహత్॥

తా॥ ఇది సత్యనారాయణ దేవునియొక్క వ్రతము. ఇది అన్ని కోరికలనిచ్చునది. దీనివలన ధనధాన్యాది గొప్ప సంపత్తులు కలుగును.

శ్లో॥ తస్మాదేతద్వ్రతంజ్ఞాత్వా కాష్ఠక్రేతాఽతిహర్షితః ।
పపౌజలం ప్రసాదంచ భుక్త్వాస్వనగరంయయౌ॥

తా॥ కట్టెలమ్మువాడు ఆ బ్రాహ్మణునివలన యీవ్రతఫలమును దెలిసికొని సంతుష్టమనస్సుగలవాడై ఉదకమునుపానముచేసి తర్వాతప్రసాదంను భక్షించిన తనపట్టణమునుగూర్చి వెళ్ళినవాడాయెను.

శ్లో॥ సత్యనారాయణందేవం మానసేనేత్యచింతయేత్ ।
కాష్ఠవిక్రయతో గ్రామే ప్రాప్యతేచాద్యయద్ధనం ।
తేనైవసత్యదేవస్య కరిష్యే వ్రతముత్తమం ।
ఇతిసంచిత్యమనసా కాష్ఠంకృత్వాతుమస్తకే॥

తా॥ ఓ సత్యనారాయణస్వామీ! మీ పూజను చేయుటకు ఉపక్రమించినాను. ఈకట్టెలమ్ముటవలన నాకు యెంతద్రవ్యము లభ్యమగునో ఆద్రవ్యముచేతనే మీవ్రతమును చేయగలను. అని పలికినవాడై ఆకట్టెలమోపును శిరస్సునందుంచుకొనెను.

శ్లో॥ జగామనగరేరమ్యే ధనినాంయత్రసంస్థితిః । తద్దినేకాష్ఠమూల్యంచ ద్విగుణంప్రాప్తవానసౌ । తతఃప్రసన్నహృదయస్సుప్రక్వంకదళీఫలం। శర్కరాఘృతదుగ్ధంచ గోధూమస్యచచూర్ణకం । కృత్వైకత్రసపాంచ గృహీత్వాస్వగృహంయయౌ॥

తా॥ పిమ్మట సుందరమైన యానగరమందు ధనవంతులున్న వీధికి వెళ్లెను. ఆ కట్టెలమ్మువాడా దినమందు సత్యదేవుని మహిమచేత రెట్టింపుధనమును బొందిన వాడై పిమ్మట నిర్మలమైన మనస్సుగలవాడై చక్కగాపండిన యరటిపండ్లును పంచదారయును, నెయ్యి,

పాలు, గోధుమపిండియును సమపాళ్ళు గలుగునట్లుగా తీసికొని తన యింటికిఁ వెళ్ళిన వాఁడాయెను.

శ్లో॥ తతో బంధూన్సమాహూయ చకార విధినావ్రతం।
తద్వ్రతస్య ప్రభావేన ధనపుత్రాన్వితో భవేత్ ।
ఇహలోకే సుఖంభుక్త్వా చాంతేసత్య పురంయయౌ ॥

తా॥ పిమ్మట బంధువులను బిలుచుకొని కల్పోక్త విధిగా నీవ్రతమును జేసెను. ఈ వ్రతమహిమచేత ఆ కట్టెలమ్మువాడు ధనము తోను, పుత్రులతోను నిండియుండెను. ఇహ లోకంబున సమస్త సుఖములు ననుభవించి జీవితాంతంబున వైకుంఠమును బొందు వాడాయెను. ఇతి ద్వితీయోఽధ్యాయ స్సమాప్తః

—౦—౦—౦—

అథ తృతీయోఽధ్యాయ ప్రారంభః

సూతః॥ శ్లోః ప్రసంగేన ప్రవక్ష్యామి శృణుధ్వం మునిసత్తమా ।
పురాచోల్కా ముఖోనామ నృపశ్చాసీన్మహీపతిః॥

తా॥ ఓ మునులారా! ఇప్పుడు తిరిగి మరియొక కథను జెప్పు చున్నాను వినుఁడు. పూర్వకాలమందు ఉల్కాముఖుఁడను పేరుగల యొకరాజు భూమికధిపతిగా నుండెను.

శ్లో॥ జితేంద్రియస్సత్యవాదీ గచ్ఛన్ దేవాలయంప్రతి ।
దినేదినే ధనందత్వా ద్విజాన్సంతోష యేత్సుధీః ॥

తా॥ ఆ రాజు ఇంద్రియ నిగ్రహము కలవాడు. సత్యము పలుకువాడు, ప్రతిదినమందు దేవాలయమును గూర్చి వెళ్ళువాడు. ప్రతిదినంబును బ్రాహ్మణులను సంతోష పఱచుచు ద్రవ్యదాత యని పించు కొని యుండెను.

శ్లో॥ భార్యాతస్య ప్రముగ్ధాచ సరోజవదనాసతీ ।

భద్రశీలానదీతీరే సత్యస్యవ్రతమాచరేత్ ॥

తా॥ ఆ రాజునకు సుందర మయిన పతివ్రతయగు భార్యకలదు. వారుభయులు భద్రశీలా నదీ తీరంబున సత్యదేవుని వ్రతమును జేసిరి.

శ్లో॥ ఏతస్మిన్నంతరే తత్ర సాధురేకస్సమాగతాః ।
వాణిజ్యార్థం బహుధనైః రనేకైః పరిపూరితామ్ ॥
నావం సంస్థాప్య తత్తీరే జగామన్నృపతిం ప్రతి ।
దష్ట్వాచ వ్రతినం భూపం పప్రచ్ఛ వినయాన్వితః ॥

తా॥ ఈ వ్రతమును జేయుకాలమందు నతనికడ కొకకు సాధువను నొక కోమటి బహువిధములయిన ద్రవ్యములతో గూడ వచ్చిన వాడై ఓడను ఆ భద్రశీలా నదీ తీరంబున నుంచి ఆ నదీ తీర మందు సత్యవ్రతమును జేయుచున్న యా రాజునుజూచి వినయముతో నొకప్రశ్న జేసిన వాడాయెను.

సాధుః॥ శ్లో॥ కిమిదం కురుషే రాజన్ భక్తి యుక్తేనచేతసా ।
ప్రకాశం కురుతత్సర్వం శ్రోతుమిచ్ఛామి సాంప్రతమ్ ॥

తా॥ ఓ రాజా! భక్తితోఁజేయు నీ వ్రతము ఏమి, ఇది సవిస్తరముగా జెప్పుము వినుటకు నాకా శక్తి గలిగి యుండెనని ప్రశ్న చేసెను.

రాజా॥ శ్లో॥ పూజనం క్రియతే సాధో విష్ణోరతుల తేజసః ।
వ్రతంచ స్వజనైస్సార్థం పుత్రాద్య వాప్తి కామ్యయా॥

తా॥ ఓ కోమటీ! నిరుపమాన తేజశ్శాలియగు శ్రీ సత్యనారాయణ వ్రతముయొక్క పూజను చేయుచున్నాను. ఈ వ్రతము నేను స్వజనులతో గూడ కూడుకొని పుత్రాది ప్రాప్తికై చేయుచుంటినని రాజు వణిక్కునితో జెప్పెను.

శ్లో॥ భూపస్య వచనం శ్రుత్వా సాధుః ప్రోవాచ సాదరం ।
మమాపి సంతతిర్నాస్తి హేతస్మాజ్జాయతే ధునమ్ ॥

తా॥ ఆ వర్తకుడు రాజుయొక్క వాక్యమును విని యాదరణ

కలుగునట్లుగా నీ క్రింది వాక్యమును బలికెను. ఓ రాజా! నాకును సంతానము లేదు. ఈ సత్యవ్రతము వలన నిశ్చయముగా సంతానముకలుగునని పలికెను.

శ్లో॥ తతోనివృత్య వాణిజ్యా త్సానందో గృహమాయయౌ॥
భార్యాయై కథితం సర్వం వ్రతం సంతతి సంతతి దాయకమ్ ॥

తా॥ అనంతర మా వర్తకుఁడు వర్తకము మానివేసి యానందముతోఁ గూడిన వాఁడై తనయింటికి వెళ్ళి సంతానము నిచ్చు నట్టి యీ సత్యవ్రతమును భార్యకుఁ జెప్పిన వాఁడాయెను.

శ్లో॥ తదావ్రతం కరిష్యామి యదామే సంతతిర్భవేత్ ।
ఇతి లీలావతీం ప్రాహ పత్నీం సాధుస్స సత్తమః ॥

తా॥ నాకు నెప్పుడు సంతానము కలుగునో యప్పుడే యీ సత్యవ్రతమును జేసెదనని సాధువు తన భార్యతోఁ జెప్పెను.

శ్లో॥ ఏకస్మిన్దివసేతస్య భార్యా లీలావతీసతీ ।
భర్తృయుక్తాఽనందచిత్తాఽభవద్ధర్మ పరాయణా ॥

తా॥ అతని భార్యయైన లీలావతి ఒకానొక దినంబున ధర్మమందాసక్తి గలిగి పెనిమిటితోఁ గూడి యానందమును బొందు చుండెను. (అనగా సంభోగము చేసిరనుట.)

శ్లో॥ గర్భిణీసాఽభవత్తస్య భార్యాసత్య ప్రసాదతః ।
దశమేమాసి వైతస్యాః కన్యారత్న మజాయత ॥

తా॥ ఈ లీలావతి సత్యదేవుని యొక్క యనుగ్రహము వలన గర్భము ధరించినదాయెను. పదియవ మాసంబున యోగ్యతగల కుమార్తె జన్మించెరు.

శ్లో॥ దినేదినే సావవృధే శుక్ల పక్షే యథాశశీ ।
నామ్నా కళావతీ చేతి తన్నామ కరణం కృతమ్ ॥

తా॥ ఆ చిన్నది పుట్టినదిమొదలు శుక్ల పక్ష చంద్రుని వలె

వృద్ధి పొందుట చేత ఆ చిన్నదానికి కళావతియని నామకరణము చేసిరి.

శ్లో॥ తతో లీలావతీ ప్రాహ స్వామినం మధురం వచః ।
సంకల్పితం కిం న కరోషి పురాసంకల్పితం వ్రతం ॥

తా॥ అనంతరము లీలావతియను సతని పెనిమిటిని గూర్చి స్వామీ! పూర్వము తమరు సంకల్పించిన వ్రతమెందు నిమిత్తము చేయరని యడిగెను.

సా॥ శ్లో॥ వివాహ సమయే తస్యాః కరిష్యామి వ్రతంప్రియే ।
ఇతి భార్యాం సమాశ్వాస్య జగామ నగరం ప్రతి ॥

తా॥ ఓ ప్రియురాలా! పుత్రికయొక్క వివాహ కాలమందు సత్యవ్రతము చేసెదను అని యీ ప్రకారము తన భార్యయైన లీలావతి తో చెప్పిన వాడై ఆమెను సమాధాన పఱచి పిమ్మట వర్తకము కొఱకు పట్టణమును గూర్చి వెళ్ళిన వాడాయెను

శ్లో॥ తతః కళావతీ కన్యా వవృధే పితృవేశ్మని ।
దృష్ట్వా కన్యాంతతస్సాధుః నగరేసఖి భిస్సహ ॥
మంత్రయిత్వా ద్రుతందూతం ప్రేషయామాస ధర్మవిత్ ।
వివాహార్థంచ కన్యాయావరం శ్రేష్ఠం విచారయ ॥

తా॥ పిమ్మట కళావతియను చిన్నది తండ్రియొక్క గృహమందు వృద్ధి బొందు చుండెను. కొంత కాలమునకు స్నేహితురాండ్రతో కూడ కూడుకొని యాడుకొను చున్న తనకుమార్తెను జూచినవాడై ధర్మము తెలిసిన యా వర్తకుండు ఆ చిన్నదాని వివాహ కాలము సమీపించినదని తెలిసికొని త్వరితముగా తనదూతను తన కుమార్తె యొక్క వివాహము కొఱకు శ్రేష్ఠుడయిన వరుని విచారింపుమని ఆజ్ఞ యిచ్చిన వాడాయెను.

శ్లో॥ తేనాజ్ఞప్తశ్చ దూతోఽసౌ కాంచనం నగరంయయౌ ॥
తస్మాదేకం వణిక్పుత్రం సమాదాయాగతోహిసః ॥

తా॥ పిదప ఆ భటుఁడు వర్తకునిచే ఆజ్ఞబొందిన వాఁడై

కాంచనమను పట్టణమును గూర్చి వెళ్ళిన వాఁడాయెను. అచ్చోటనుండి ఒక వర్తకునియొక్క పిల్లవానిని తీసికొని యథాస్థానమునకు వచ్చిన వాఁడాయెను.

శ్లో॥ దృష్ట్వాతం సుందరం బాలం వణిక్పుత్రం గుణాన్వితం ॥
జాతిభిర్బంధుభిస్సార్థం వృతుష్టేన చేతసా ।
దత్తవాన్సాధుః పుత్రీంతాం కన్యాం విధివిధానతః ॥

తా॥ అప్పుడా సాధువు మంచి గుణములు గల సుందరుఁడైన వణిక్పుత్రునిఁ జూచి జ్ఞాతులతోఁ బంధువులతోఁ గూడి సంతుష్ట మనస్సు గల వాఁడై తన కుమార్తెను శాస్త్రోక్త విధిగా కన్యాదానము చేసెను.

శ్లో॥ తతో భాగ్యవశాత్తేన విస్మృతం వ్రతముత్తమం।
వివాహ సమయేతస్యా స్తేన రుష్టోఽభవత్ప్రభుః ॥

తా॥ తర్వాత ఆ వర్తకుఁడు ధనాధిక్యముచేత వివాహకాలమందున్న సత్యవ్రతమును మఱచుట చేత సత్యనారాయణ స్వామి కోపము గల వాఁడాయెను.

శ్లో॥ తతఃకాలేన నియతో నిజకర్మ విశారదః ।
వాణిజ్యార్థం గతశ్శీఘ్రం జామాత్రు సహితో వణిక్ ।
రత్నసానుపురేరమ్యే స్థిత్వా సింధు సమీపతః ॥
వాణిజ్య మకరోత్సాధుర్జామాత్రా శ్రీమతా సహ ॥

తా॥ కొంతకాలమునకు పిమ్మట తనకర్మ పరిపాకమున శీఘ్రముగా నలుని దీసికొని వర్తకము నిమిత్తము బయలు వెడలి యతిరమ్యమైన రత్నసాను పురంబున సముద్ర తీరమందు భాగ్య మంతుఁడగు నల్లునితోఁ గూడి వర్తకము చేయుచుండెను.

శ్లో॥ తౌగతౌ నగరం రమ్యం చంద్రకేతోర్నృపస్యచ ।
ఏతస్మిన్నంతరే కాలే సత్యనారాయణః ప్రభుః ॥
భ్రష్ట ప్రతిజ్ఞ మాలోక్య శాపంతస్మై ప్రదత్తవాన్ ॥

తా॥ వారిద్దరు చంద్రకేతు మహానగరమునకుఁ బోయిరి. ఆ సమయంబున సత్యనారాయణ మూర్తి భ్రష్టప్రతిజ్ఞ గల వానిగా దెలిసికొని యావర్తకునికి శాపంబిచ్చెను.

శ్లో॥ దారుణం కఠినంచాస్య మహద్దుఃఖం భవిష్యతి ।
ఏతస్మిన్దివసే రాజ్ఞో ధనమాదాయ తస్కరః ।
తత్రైవచాగతశ్చౌర్యా ద్వణిజౌ యత్ర సంస్థితౌ ॥

తా॥ దారుణమైన కఠినమైన గొప్ప దుఃఖమును బొందుమని శపించెను. ఈ శాపం బిచ్చిన రోజుననే శాప మహిమ చేత నొక దొంగవాఁడు ఆ చంద్రకేతు మహారాజు యొక్క గృహమందు ధనమును దొంగిలించి యావర్తకులున్న స్థలమునకే వచ్చిన వాఁడై.

శ్లో॥ తత్పశ్చాద్ధావకాన్దూతాన్ దృష్ట్వాభీతేనచేతసా ।
ధనసంస్థాప్యతత్రైవ నతుశీఘ్రమలక్షితః ॥

తా॥ అతని యొక్క వెనుక తరుముచున్న భటులను జూచి భయము కలవాఁడై ధనమును వర్తకులున్న స్థలమందే యుంచి కనఁబడని వాఁడాయెను,

శ్లో॥ తతోదూతాస్సమాయాతాః యత్రాస్తే సజ్జనో వణిక్ ।
దృష్ట్వానృపధనంతత్ర బధ్వానీతౌ వణిక్సుతౌ ॥

తా॥ అనంతరము దూతలు వచ్చి సత్పురుషుఁడయిన యావర్తకుడు యెచ్చట నున్నాఁడో యచ్చటనే యాధనమును జూచి వీరలే దొంగలని యా వర్తకుల నిద్దరిని కట్టి తీసికొని వెళ్ళిరి.

శ్లో॥ హర్షేణ ధావమానాశ్చ ఊచుస్నృప సమీపతః ।
తస్కరాద్వౌ సమానీతౌ విలోక్యాజ్ఞాపయ ప్రభో ॥

తా॥ ఆ దూతలు ఇద్దరు దొంగలను తీసికొని సంతోషముతో శీఘ్రముగా చంద్రకేతు మహారాజు వద్దకు వచ్చి ఓ రాజా! ఇద్దరు దొంగలను పట్టి తెచ్చితిమి. వీరలఁజూచి చేయుపని నాజ్ఞాపింపుఁడు అనియడిగెను.

శ్లో॥ రాజ్ఞాఽఽజ్ఞప్తా స్తతశ్శీఘ్రం దృఢం బద్ధ్వాతుతౌ ప్రభో ॥
స్థాపితౌచ మహా దుర్గే కారాగారేఽవిచారతః ॥

తా॥ అనంతర మాభటులు రాజుచే నాజ్ఞాపింప బడిన వారై విచారణ లేకుండ వర్తకు లిద్దఱిని సంకెళ్ళువేసి శీఘ్రముగా కఠినమైన బంధిఖానా యందుంచిన వారైరి.

శ్లో॥ మాయయా సత్యదేవస్య నశ్రుతంకై స్తయోర్వచః ।
తతస్త యోర్ధనం రాజ్ఞా గృహీతం చంద్రకేతునా ॥

తా॥ సత్యదేవుని యొక్క మహిమచేత వర్తకులు చెప్పుకొను చున్న సంగతులు ఎవరి చేతనున్ను వినబడని వాడాయెను. వారిని ఖయిదు చేసిన తర్వాత వారి సంబంధమయిన ధనము రాజుచే తీసి కొన బడెను.

శ్లో॥ తచ్ఛాపాచ్చత యోర్గేహే భార్యాచైవాతి దుఃఖితా ।
చోరేణాపహృతం సర్వం గృహే యచ్చస్థితం ధనమ్ ॥

తా॥ సత్యదేవుని శాపము వల్లనే వారి గృహ మందుండు భార్య కూడ మిక్కిలి దుఃఖము ననుభవించెను. అది యేమనగా గృహమందున్న ధనమంతయు దొంగలు అపహరించిరి.

శ్లో॥ ఆధివ్యాధి సమాయుక్తా క్షుత్పిపాసాది దుఃఖితా ।
అన్నచింతా పరానూత్వా బభ్రామచ గృహేగృహే ॥

తా॥ ఇంకా మనోవ్యధ శరీర బాధలు కలదై యాకలి దప్పులు కలిగి అన్న మెచ్చట దొరకునను విచారము కలిగి ప్రతి గృహమందు దిరుగు చుండెను.

శ్లో॥ కలావతీతి కన్యాఽపి బభ్రామ ప్రతివాసరం ।
ఏకస్మిన్దివసే యాతా క్షుధార్తా ద్విజ మందిరమ్ ॥

తా॥ కలావతియను నతని కుమార్తెయున్ను ప్రతి దినము యాచన కొఱకుం దిరుగు చుండెను. ఇట్లు తిరుగు చుండగా నొకా

నొక దినంబున ఆకలి కలదై ఒక బ్రాహ్మణ గృహమును గూర్చి వెళ్ళిన దాయెను.

శ్లో॥ గత్వాఽపశ్యద్వ్రతంతత్ర సత్యనారాయణస్యచ ।
ఉపవిశ్య కథాం శ్రుత్వా వరంప్రార్థిత వత్యపి ॥

తా॥ ఆ బ్రాహ్మణుని గృహమునకు వెళ్ళి సత్యనారాయణ వ్రతమునుజూచి తదనంతరంబున కూర్చుండి వ్రతకథను విని సత్యదేవుని గూర్చి మిక్కిలి ప్రార్థించిన దాయెను.

శ్లో॥ ప్రసాద భక్షణం కృత్వా యయౌ రాత్రౌ గృహంప్రతి ।
మాతా కళావతీ కన్యాం కథయామాస ప్రేమతః ॥

తా॥ ప్రసాదమును భక్షించి రాత్రియందె ఇంటికి వెళ్ళెను. తల్లి ప్రేమ గల తన కుమార్తెను ప్రశ్నించెను.

శ్లో॥ పుత్రీరాత్రౌ స్థితాకుత్ర కింతే మనసివర్తతే ।
కన్యాకలావతీ ప్రాహ మాతర ప్రతి సత్వరమ్ ॥

తా॥ రాత్రికాలము కొంత గడగుటచే వయఃకాలమందుండి పెనిమిటి సమీపమునందు లేకుండుటచేత తల్లి సంశయము కలదై ఓ పుత్రికా! యింతరాత్రి యచ్చట నున్నావు? నీ మనస్సులో నేమి సంకల్పము కలిగినదని శిక్షా పూర్వకముగా నడుగగా కలావతియను చిన్నది తల్లియొక్క మనస్సును తెలిసికొని ఆలోచన లేకుండ త్వరగా జవాబిచ్చెను.

శ్లో॥ ద్విజాలయే వ్రతం మాతః దృష్టంవాంఛిత సిద్ధిదం ।
తచ్ఛృత్వాకన్యకావాక్యం వ్రతం కర్తుం సముద్యతా ॥

తా॥ ఓ తల్లీ! బ్రాహ్మణుని యొక్క గృహమందు సమస్త కోరికలనిచ్చు సత్యనారాయణ వ్రతమును జూచితినని చెప్పెను. ఆ పుత్రిక యొక్క వాక్యమును వినగానే పూర్వము తన పెనిమిటి యొక్క ప్రతిజ్ఞజ్ఞాపకము తెచ్చుకొని యిందువల్ల గదా యింతకష్టముల పాలయితిమని యా వ్రతమును జేయుటకు ప్రారంభించెను.

శ్లో॥ సాముదాతువణిగ్భార్యా సత్యనారాయణస్యవై ।
వ్రతం చక్రేతి దాసాధ్వీ బంధుభిస్స్వజనైస్సహ ॥

తా॥ వర్తకుని భార్యయైన లీలావతి బంధు జనులతో గూడ తత్క్షణమే సత్యవ్రతమును జేసెను.

శ్లో॥ భర్తృజామాతరౌక్షిప్రమాగచ్ఛేతాం స్వమాశ్రమం ।
అపరాధంచమే భర్తుర్జామాతుః క్షంతుమర్హసి ॥

తా॥ నా పెనిమిటి అల్లుడున్నూ త్వరగా నింటికి వచ్చెదరు గాక, వారియొక్క తప్పును క్షమించవలెనని ఆ దేవుని ప్రార్థించెను.

శ్లో॥ వ్రతేనానేన సంతుష్టో సత్యనారాయణః ప్రభుః ।
దర్శయామాస స్వప్నంహి చంద్రకేతేర్నృపస్యచ ॥

తా॥ సమర్థుండయిన యీ సత్యనారాయణ మూర్తి యీ వ్రతముచే సంతోషించినవాడై చంద్రకేతు మహారాజునకు స్వప్నమును కనబఱచెను

శ్లో॥ బంధితౌ మోచయ ప్రాతః వణిజౌ నృపసత్తమ ।
దేయంధనంచ తత్సర్వం గృహీతం యత్త్వయాఽధునా ॥

తా॥ ఓ రాజా! ఉదయమున బంధించియున్న వర్తకుల నిద్దరను ప్రాతఃకాలంబున విడిపించి నీవు తీసుకొనిన ధనమంతయు నియ్యతగినది.

శ్లో॥ నోచేత్త్వాం నాశయిష్యామి సరాజ్య ధనపుత్రకం ।
ఏవమాభాష్య రాజానం ధ్యానగమ్యోఽభవత్ప్రభుః ॥

తా॥ ఆ ప్రకారము చేయని యెడల నీ రాజ్యము, నీ ధనము నీ పుత్రులతోఁ గూడన నిన్ను నశింపఁజేసెదనని రాజును గూర్చి స్వప్నమందు జెప్పి సత్యనారాయణ మూర్తి యదృశ్యుఁడాయెను.

శ్లో॥ తతః ప్రభాత సమయే రాజాచ స్వజనైస్సహ ।
ఉపవిశ్య సభామధ్యే ప్రాహ స్వప్నం జనం ప్రతి ॥

తా॥ పిమ్మట ఆ చంద్రకేతు మహారాజు ప్రాతః కాలమందు స్వజనులతో గూడుకొని సభామధ్యంబున కూర్చుండి తనకు రాత్రి యందు సంభవించిన స్వప్నమును ప్రజలతో జెప్పిన వాడాయెను.

శ్లో॥ బద్ధౌమహాజనౌశీఘ్రం మోచయధ్వం వణిక్సుతౌ ।
ఇతిరాజ్ఞోవచశ్శ్రుత్వా మోచయిత్వా మహాజనౌ ॥

తా॥ ఆ రాజు స్వప్న వృత్తాంతమును జెప్పి బంధిఖానాలో నున్న మహాత్ములయిన వర్తకులను విడిపింపుడని పలుకఁగా నా వాక్యమును విని యా మహాత్ములను విడిపించిరి.

శ్లో॥ సమానీయనృప స్యాగ్రే ప్రాహుస్తేన వినయాన్వితాః ॥
ఆ నీతౌద్వౌ వణిక్పుత్రౌ ముక్తౌని గళ బంధనాత్ ॥

తా॥ తీసుకొని వచ్చిరాజు ముందరను వినయము కలవారయిన భటులు వర్తకుల నిద్దరను సంకెళ్ళనుండి విడిపించి తీసుకొని రాబడిరని పలికిరి.

శ్లో॥ తతో మహాజనౌనత్వా చంద్రకేతుం నృపోత్తమం ।
స్మరంతౌ పూర్వవృత్తాంతం నోచర్భయ విహ్వలౌ ॥

తా॥ ఆ భటులు చెప్పిన తర్వాత మహాత్ములయిన యా వర్తకులు రాజశ్రేష్ఠుఁడయిన యా చంద్రకేతు మహారాజునకు నమస్కరించి విచారించి విచారణలేక శిక్షించిన పూర్వ వృత్తాంతమును జ్ఞప్తికి తెచ్చుకొని తిరిగి విచారణ లేకుండ యేమి శిక్ష వేయునోయని భయము చేత నేమియు పలుకక యూరకుండిరి.

శ్లో॥ రాజా వణిక్సుతౌ వీక్ష్యవచః ప్రోవాచ సాదరం ।
దైవాత్ప్రాప్తం మహద్దుఃఖ మిదానీం నాస్తివైభయమ్ ॥

తా॥ ఆ చంద్రకేతు మహారాజు వర్తకులనుజూచి యిదివరకు యీ గొప్ప దుఃఖము దైవాధీనముగా కలిగినది. ఇప్పుడు మీకు యేమియు భయము లేదని ధైర్య వాక్యము బలికెను.

శ్లో॥ తదానిగళ సంత్యాగం క్షౌరకర్మాద్య కారయత్ ।
వస్త్రాద్యలంకృతిం దత్వా పరితోష్య నృపశ్చతౌ ॥

తా॥ అప్పుడే సంకెళ్ళూడదీయించి క్షౌరకర్మ మొదలగు వానిని చేయించెను పిమ్మట వస్త్రాలంకారములిచ్చి వారిని సంతోషింపజేసి

శ్లో॥ పురస్కృత్య వణిక్పుత్రౌ వచసాతోషయద్భృశం ।
పురానీతంతు యద్ద్రవ్యం ద్విగుణీకృత్య దత్తవాన్ ॥

తా॥ ఆ వర్తకుల నిరువురను గౌరవించి స్తోత్ర వాక్యములచే మిక్కిలి సంతోష పఱచినవాడై పూర్వంబున తాను గ్రహించిన యే ద్రవ్యము కలదో ఆ ద్రవ్యమును రెట్టింపు చేసి తిరిగి యిచ్చిన వాడాయెను.

శ్లో॥ ప్రోవాచతౌ తతోరాజా గచ్ఛసాధో నిజాశ్రమం ।
రాజానం ప్రణిపత్యాహ గంతవ్యం త్వత్ప్రసాదతః ॥

తా॥ సత్కారము జరిగిన తర్వాత రాజు ఓ వర్తకులారా! మీ యింటికి వెళ్ళుడూ అని పలికెను: పిమ్మట ఆ వర్తకులు రాజునకు నమస్కరించి మీ యనుగ్రహము వలన నింటికి వెళ్ళుట కలిగినదని పలికెను. ఇతి తృతీయోఽధ్యాయ స్సమాప్తః ॥

—(०)—(०)—(०)—

—♦ అథచతుర్థోఽధ్యాయ ప్రారంభః ♦—

సూతః॥శ్లో॥ యతాత్రింకృత్వాతతస్సాధుర్మంగళా చారపూర్వకం ।
బ్రాహ్మణేభ్యో ధనందత్వా యయౌస్వనగరం ప్రతి ॥

తా॥ అటుపిమ్మట సాధువు మంగళాచార పూర్వకముగ యాత్ర జేసి యా సమయంబున బ్రాహ్మణులకు ధనమునిచ్చి తనపట్టణమునకు బయలు వెడలెను.

శ్లో॥ కియద్దూరంగతే సాధౌ సత్యనారాయణః ప్రభుః ।

జిజ్ఞాసాం కృతవాన్ సాధో నౌకాయాము స్తికింతవ ।

తా॥ కొంతదూరము వెళ్ళగా నప్పుడు శ్రీ సత్యనారాయణ ప్రభువు వీనిమనస్సును పరీక్షింప దలంపుతో విరాగిగా నచ్చటికి వచ్చి ఓ సాధూ! నీ పడవలో నున్నసరుకేమిటి యని యడిగెను.

శ్లో॥ తతోమహాజనౌ మత్తౌ హేళయాచ ప్రహస్యవై ।
కథం పృచ్ఛసిభోదండిన్ ముద్రాంనేతుంకి మిచ్ఛసి ॥

తా॥ అప్పుడావర్తకులు మత్తులయి పరిహాసము జేయుచు నో సన్యాసీ! డబ్బుతీలుకొను తలంపు నీ కున్నది గాబోలు మాపడవలో.

శ్లో॥ లతాపత్రాదికం చైవ వర్తతే తరణౌమమ ।
ఇత్యుక్తం వచనం శ్రుత్వా సత్యం భవతు తే వచః ॥

తా॥ అనంతర మా వర్తకులు ప్రారబ్ధ వశముచేత ఆ నావ యందు ఆకులు తీగలున్నవని యనగా నా పరుష వాక్కును స్వామి విని నీవుపలుకుమాట సత్యమగును గాక యని పలికెను?

శ్లో॥ ఏవముక్త్వాగతశ్శీఘ్రం దండీతస్య సమీపతః ।
కియద్దూరం తతోగత్వా స్థితస్సింధు సమీపతః ॥

తా॥ ఈ ప్రకారము సన్యాసి ఆవర్తకుని దగ్గఱ పలికిన వాడై సముద్రమునకు కొంత దూరము వెళ్ళి ఆ సముద్రసమీప మందే యుండిన వాడాయెను.

శ్లో॥ గతేదండిని సాధుశ్చ కృతసత్య క్రియ స్తథా ।
ఉత్థితాం తరణీం దృష్ట్వా విస్మయం పరమంయయౌ ॥

తా॥ అంతట సాధువు నిత్యకృత్యముల దీర్చుకొని మిక్కిలి తేలి యున్న పడవను చూచి గొప్పయాశ్చర్యము కలిగెను.

శ్లో॥ దృష్ట్వాలతాదికంచైవ మూర్ఛితో న్యపతద్భువి ।
లబ్ధసంజ్ఞో వణిక్పుత్ర స్తతశ్చింతాన్వితోఽభవత్ ॥

తా॥ పడవ యందున్న యాకులు. తీగెలు, మొదలయిన వానిని

జూచి తానుంచిన పెట్టెలు లేకపోవడము చేత మూర్ఛను బొందిన వాఁడయి భూమియందు పడి దొర్లుచు కొట్టుకొనుచు తెలివిలేక కొంత సేపుండిన పిమ్మట తెలివి తెచ్చుకొని ధనమంతా వృధాగా ఆకులయి పోయెనని విచారము గలవాఁడై యుండెను.

శ్లో॥ తదాతు దుహితుః కాంతో వచనం చేద మబ్రవీత్ ।
కిమర్థం క్రియతే శోక శ్శాపోద త్తశ్చ దండినా ॥

తా॥ ఆ విచారమును బొందు కాలమందు అల్లుడు ఓ మామా! యెందుకు దుఃఖించడము, ఆ సన్యాసిచే శాపమియ్యబడినదని పలికెను.

శ్లో॥ శక్యతే తేన సర్వంహి కర్తుంచాత్రనసంశయః ।
అతస్తం శరణం యామో వాంఛితార్థో భవిష్యతి ॥

తా॥ ఈ సన్యాసి సమస్తమును సృష్టించుటకును, సంహరించుటకును, సమర్థుడు కనుక వారిని శరణు జొచ్చెదము. వారు మన దుఃఖమును నిశ్చయముగ పోగొట్టగలరు. మనకోరికలు సిద్ధింపగలవని అల్లుఁడనెను.

శ్లో॥ జామాతుర్వచనం శ్రుత్వా తత్సకాశంగతో వణిక్ ।
దృష్ట్వాచ దండినం భక్త్యా నత్వాప్రోవాచ సాదరం ॥

తా॥ అల్లునియొక్క వాక్యమును సన్యాసి యొద్దకు వెళ్ళిచూచి భక్తిచే నమస్కరించి ఆదరణతో కూడినవాఁడై ఒకవాక్యము పలికెను.

శ్లో॥ క్షమస్వచాపరాధంమే యదుక్తం తవసన్నిధౌ ।
ఏవం పునఃపునర్నత్వా మహాశోకాకులోఽభవత్ ॥

తా॥ ఓ బాబా! మహానుభావా! మీవద్ద యే యనృతవాక్యము పలుకబడెనో దానివంతను దానివంతను క్షమింపుమని మాటిమాటికి నమస్కరించు చున్న వాఁడై గొప్ప దుఃఖమును బొందు చున్న వాఁడాయెను.

శ్లో॥ ప్రోవాచవచనం దండీ విలపంతం విలోక్యచ ।
మారోదీశ్శృణుమద్వాక్యం మమపూజా బహిర్ముఖః ॥

మమమాయాజ్ఞయా చదుర్బుద్ధే లబ్ధం దుఃఖం ముహుర్ముహుః॥

తా॥ పిమ్మట సన్యాసి దుఃఖించుచుండిన వర్తకుని జూచి ఓ వర్తకుఁడా! మాటలను వినుము ఓ జ్ఞానహీనుఁడా! నా పూజను విడచి వేయుటచే నా యాజ్ఞవలన మాటి మాటికి దుఃఖము సంభవించు చున్నదని చెప్పెను,

శ్లో॥ తచ్ఛ్రుత్వా భగవద్వాక్యం స్తుతింకర్తుం సముద్యతః ॥

తా॥ ఆ భగవంతుని వాక్యమును విని స్తోత్రమును జేయుటకు ప్రారంభించెను.

సాధుః॥శ్లో॥ త్వన్మాయా మోహితాస్సర్వే బ్రహ్మాద్యాస్త్రిదివౌకసః ।
నజానంతి గుణా న్రూపం తవాశ్చర్య మిదం ప్రభో ॥

తా॥ ఓయి మహానుభావా! బ్రహ్మాదులగు సమస్త దేవతలు దేవరవారి మాయచే మోహపెట్టఁబడి యాశ్చర్యకరమగు నీ సగుణ రూపమునే తెలిసికొన లేక యుండగా నిర్గుణస్వరూపము మనోవాక్కుల కందనిది తెలిసికొన శక్యముగాదు స్వామీ.

శ్లో॥ మూఢోఽహం త్వాం కథంజానే మోహితస్తవ మాయయా ।
ప్రసీద పూజ యిష్యామి యథావిభవ విస్తరం ॥

తా॥ నేను మూఢుడను దేవరవారి మాయచే మోహింపబడి మిమ్మెట్టి ప్రకారము దెలిసికొనఁగలను? ఇంతటినుండి నా విభవము కొలఁది మిమ్ముపూజించెదను అనుగ్రహింపుము.

శ్లో॥ పురావిత్తంచ యత్సర్వ మనుగృహ్ణీష్వతత్ప్రభో ।
పాహిమాం పుండరీకాక్ష త్వా మద్యశరణాగతమ్ ।
శ్రుత్వా భక్తి యుతం వాక్యం పరితుష్టో జనార్దనః ।
వరంచ వాంఛితం దత్వా తత్రైవాంతర ధీయత ॥

తా॥ ఓ స్వామీ! నా పూర్వధనమునంతను అనుగ్రహింపుము. (ఇమ్ము) ఓ పుండరీకాక్షా! శరణాగతుఁడనయిన నన్ను నిప్పుడు రక్షింపుము. అను భక్తిగల యా వర్తకుని వాక్యమునువిని సంతో

షము గలవాఁడై విష్ణుమూర్తిఁ గోరిన కోరికల నిచ్చి అచ్చటనే కన బడక పోయెను.

శ్లో॥ తత్రో నావం సమారుహ్య దృష్ట్వా విత్తప్రపూరితాం। కృపయా
సత్యదేవస్య సఫలం వాంఛితంమమ। ఇత్యుక్త్వా స్వజనైస్సార్థం
పూజాంకృత్వా యథావిధి। హర్షేణచాభవత్పూర్ణస్సత్యదేవ
ప్రసాదతః। నావంసంయోజ్యకృతవాన్ స్వదేశగమనం తతః॥

తా॥ అంతర్ధానమయిన తర్వాత నావనుయెక్కి ధనముచేనిండిన దానిగాజూచి సత్యనారాయణుని దయచేత నాకోరిక ఫలయుక్తమయిన దనిపలికి తన స్వజనులతో కూడి సత్యవ్రతము జేసి సత్య నారాయణుని యనుగ్రహము వలన సంతోషము గలవాఁడై పిమ్మట ఆ ఓడను చక్కగా సిద్ధపరచి తన దేశమునకు ప్రయాణము చేసెను.

శ్లో॥ సాధుర్జామాతరం ప్రాహపశ్య రత్నపురీం మమ॥
దూతంచ ప్రేషయామాస నిజవిత్తస్య రక్షకమ్॥

తా॥ పిమ్మట ఓ యల్లుడా! నా రత్నపురిని చూడమని వర్తకుడు అల్లుని గూర్చిపలికెను. తన ధనసంరక్షకుఁడయిన భటుని ఆ పట్టణమునకుఁ బంపెను.

శ్లో॥ దూతోఽసౌ నగరం గత్వాసాధు భార్యావిలోక్యచ।
ప్రోవాచాత్మ హితం వాక్యం నత్వాబద్ధాంజలి స్తదా॥

తా॥ తరువాత ఆ భటుడు నగరమునకు వెళ్ళి వర్తకుని భార్యను జూచి నమస్కరించి అంజలిని పట్టిన వాఁడయి ఆమెకు హిత వాక్యము బలికెను.

శ్లో॥ నికటే నగరస్యైవ జామాత్రా సహితో వణిక్।
ఆగతో బంధు వర్గైశ్చ స్వజనైర్బహుభిర్యుతః॥

తా॥ ఓ యమ్మా! మీ పెనిమిటియైన వర్తకుఁడు మీ యల్లుని తోకూడి బంధువులతోను. నౌకర్లతోను, కూడిన వారై గ్రామ సమీపమునకు వచ్చియున్నారని పలికెను.

శ్లో॥ శ్రుత్వాదూత ముఖాద్వాక్యం మహా హర్షవతీ సతీ।
సత్యపూజాం తతః కృత్వా ప్రోవాచతనుజాం ప్రతి ॥

తా॥ సంతోషముగల పతివ్రతయైన నావర్తకుని భార్య భటుని వల్లఆవార్తను విని వెంటనే సత్యనారాయణ పూజను చేసి కుమార్తెను గూర్చి ఒకానొకవాక్యము బలికెను.

శ్లో॥ వ్రజామి శీఘ్రమాగచ్ఛ సాధు సందర్శనాయచ ।
ఇతి మాతృ వచశ్శ్రుత్వా వ్రతం కృత్వా సమాప్యచ ।
ప్రసాదంచ పరిత్యజ్య గతాసాఽపిపతిం ప్రతి ॥

తా॥ ఓ యమ్మాయీ! నేను నీ తండ్రి గారిని చూచుటకు వెళ్ళుచున్నాను. నీవును శీఘ్రముగా సత్యనారాయణ పూజను చేసికొని రమ్ము. ఇట్లు తల్లి కుమార్తెతో చెప్పగా ఆమెవిని వెంటనే సత్యనారాయణ పూజను చేసికొని ప్రసాదమును విడిచివేసి పెనిమిటిని జూచుటకు వెళ్ళినదాయెను.

శ్లో॥ తేనరుష్టస్సత్యదేవో భర్తారం తరణీ తదా ।
సంహృత్యచ ధనైస్సార్ధం జలేతస్మిన్న మజ్జయత్ ॥

తా॥ ఆ కుమార్తె ప్రసాదమును వదలి పెట్టుటచే సత్యనారాయణ మూర్తి కోపము గలవాడై ఆ చిన్నదాని పెనిమిటిని నావను కనబడకుండా చేసి సముద్రముయొక్క ఉదకమందు ధనములతో కూడా ముంచివేసిన వాడాయెను.

శ్లో॥ దృష్ట్వా తథావిధాం నావం కన్యాంచ బహుదుఃఖితాం ।
భీతేనమనసాదుఃఖ మా పురాశ్చర్య మంతికాః ॥

తా॥ దగ్గఱనున్న జనులు మునిగిన నావను దుఃఖముగల యీ చిన్నదానిని జూచివర్తకుడు తమవలన గలిగినదని యను నేమోయను భయముచేత దుఃఖమును ఆకస్మాత్తుగా సంభవించినదని యాశ్చర్యము బొందుచుండిరి.

శ్లో॥ చింతమానాశ్చతే సర్వే బభూవుస్తీరవాసకాః ।

తతో లీలావతీ కన్యాం దృష్ట్వా సా విహ్వలాభవత్ ॥

తా॥ ఆ తీరవాసు లందఱును విచారము గలవారై యుండిరి. పిమ్మట లీలావతియను నావర్తకుని భార్య దుఃఖమును బొందుచుండిన కుమార్తెను జూచి పరవశురాలై యుండెను.

శ్లో॥ విలలాపాతి దుఃఖేన భర్తారంచేద మబ్రవీత్ ।
ఇదానీం నౌకయా సార్ధం కథంసోఽభూదలక్షితః ॥

తా॥ అనంతర మందతని భార్య అతిదుఃఖము గలదై దుఃఖించెను పెనిమిటిని గూర్చి ఒకానొక వాక్యము పలికెను, అది యేమనగా యిప్పుడు మన యల్లుడు ఓడతో గూడా కనబడకుండా యే హేతువచే నుండెను.

శ్లో॥ నజానేకస్య దేవస్య హేలయానౌశ్చసాహృతా ।
సత్యదేవస్య మాహాత్మ్యం జ్ఞాతుం వక్తుం నశక్యతే ॥

తా॥ ఏ దేవుని విలాసము చేత యీ ప్రకారము జరిగినదో తెలియకున్నది సత్యదేవుని యొక్క మహిమను తెలిసికొని జెప్పుటకు యెవరితరము గాదని పలికెను.

శ్లో॥ ఇత్యుక్త్వా విలలాపైవ తతశ్చ స్వజనైస్సహ ।
తతో లీలావతీ కన్యాం క్రోడీకృత్వా రురోదహ ॥

తా॥ ఈ ప్రకారము పెనిమిటిని గూర్చి పలికి బంధు జనులతో కూడా లీలావతియను వర్తకుని భార్య కుమార్తెను కౌగలించుకొని యల్లుని గూర్చి దుఃఖించెను.

శ్లో॥ తతః కలావతీ కన్యా నష్టేస్వామిని దుఃఖితా ।
గృహీత్వా పాదుకాం తస్య హ్యనుగంతుం మనోదధౌ ॥

తా॥ పిమ్మట కలావతి యను నావర్తకుని కుమార్తె పెనిమిటి కనపడని హేతువు వలన ఆ చిన్నది మఱియొక తలంపుతో భర్తయొక్క పాదరక్షలను తీసికొని సహగమనము చేయుటకొఱకు ప్రయత్నించెను.

శ్లో॥ కన్యాయాశ్చరితం దృష్ట్వా సభార్యస్స్వజనో వణిక్ ।
అతిశోకేన సంతప్తః చింతయామాస సధర్మవిత్ ॥

తా॥ భార్యాబంధువులతో గూడినవాడై ధర్మము తెలిసిన యా వర్తకుడు కన్యయొక్క సహగమన ప్రయత్నము చూచి మిక్కిలి దుఃఖముగలవాడై విచారించెను.

శ్లో॥ హృతావా సత్యదేవేన భ్రాంతో౽హంసత్యమాయయా।
సత్యపూజాం కరిష్యామి యథావిభవ విస్తరం ।
ఇతిర్వ్యాన్సమాహూయ కథయిత్వా మనోగతం ।
నత్వాచదండవద్భూమౌ సత్యదేవం పునఃపునః ॥

తా॥ సత్యనారాయణ మూర్తిచే నపహరింప బడినదా! నేనతని మాయచే భ్రాంతినందితినా! అనివిచారించి సత్య నారాయణ మూర్తియొక్క మహిమచేతనే కలిగినదని నిశ్చయించు కొని సత్యనారాయణపూజను నా వైభవమునకు తగినట్లు చేయగలనని యిదివఱకు వలె మనస్సున నుంచిన మఱపు కలుగునని సాక్ష్యము కొఱకు నందరను పిలిచి చెప్పి వర్తకుడు యాదేవునకు నమస్కారముచేసి యూరకుండెను

శ్లో॥ తతస్తుష్ట స్సత్యదేవో దీనానాం పరిపాలకః ।
జగాదవచనంచైవ కృపయా భక్తవత్సలః ॥

తా॥ ఆ ప్రకారము వర్తకుడు మ్రొక్కిన తర్వాత దీనులను రక్షించు నట్టిన్ని భక్తులయందు ప్రేమగల సత్యనారాయణ మూర్తి వారిభక్తికి మెచ్చి దయచేత నొకానొక వాక్యము పలికెను

శ్లో॥ త్యక్త్వాప్రసాదం తే కన్యాపతిం ద్రష్టుం సమాగతా ।
అతో౽దృష్టో౽భవత్తస్యాః కన్యకాయాఃపతిర్ధ్రువమ్ ॥

తా॥ నీ కుమార్తె ప్రసాదమును భక్షింపక నిరాకరించి వచ్చినది. అందువల్ల నీ యల్లుడు కనబడుటలేదు. నిశ్చయము.

శ్లో॥ గృహంగత్వా ప్రసాదంచ భుక్త్వా సాయాతిచేత్పునః ।
లబ్ధ భర్త్రీసుతా సాధో భవిష్యతి నసంశయః ।

తా॥ ఓ వర్తకుడా! నీ కుమార్తె తిరిగి యింటికి వెళ్ళి ప్రసాదమును భుజించి తిరిగి వచ్చిన యెడల పెనిమిటిని చూడగలదు. సంశయము లేదు అని పలికెను

శ్లో॥ కన్యకాతాదృశం వాక్యం శ్రుత్వాగగన మండలాత్ ।
తక్షిప్రంతదాగృహం గత్వా ప్రాసాద మనుభుజ్యచ ।
సాపశ్చాత్పునరాగత్య దదర్శసజనం పతిమ్ ॥

తా॥ ఆ చిన్నది యాకాశమునుండి వాక్యమును విని త్వరలో యింటికి వెళ్ళి ప్రసాదమును భుజించి తిరిగి వచ్చి పరివారముతో గూడిన పెనిమిటిని జూచెను

శ్లో॥ తతః కలావతీ కన్యాం జగాదపితరం ప్రతి ।
ఇదానీం స్వగృహం యాహి విళంబం కురుషేకథమ్ ॥

తా॥ పిమ్మట కళావతి యనుచిన్నది తండ్రిని గూర్చి ఆలస్యము చేయక యింటికి వెళ్ళుదమని పలికెను

శ్లో॥ తచ్ఛ్రిత్వాకన్యకావాక్యం సంతుష్టో౽భూద్వణిక్సుతః ।
పూజనం సత్యదేవస్య కృత్వా విధి విధానతః ।
ధనైర్బంధుగణైస్సార్ధం జగామ నిజమందిరం ॥

తా॥ పిదప నా చిన్నదాని వాక్యమును విని వర్తకుడు సంతోషయుక్తుడై సత్యనారాయణవ్రతము జేసి ధనముతో బంధు జనులతో గూడి తనయింటికి వెళ్ళెను.

శ్లో॥ పౌర్ణమాస్యాంచ సంక్రాంతౌ కృవాన్సత్య పూజనం ।
ఇహలోకేన సుఖంభుక్త్వా చాంతే సత్యపురంయయౌ ॥

తా॥ అది మొదలు వర్తకుడు ప్రతి పూర్ణిమా సంక్రాంతుల యందు సత్యనారాయణ వ్రతమును జేసిన వాడై ఇహ లోకమందు సుఖము ననుభవించి జీవితాంతంబున వైకుంఠము చేరెను.

ఇతి చతుర్థో౽ధ్యాయ స్సమాప్తః

——(o)— —

అథ పంచమోఽధ్యాయ ప్రారంభః

సూతః॥శ్లో॥ అథాన్యత్సం ప్రవక్ష్యామి శృణుధ్వం మునిసత్తమాః ।
ఆసీత్తుంగ ధ్వజో రాజా ప్రజాపాలన తత్పరః ॥

తా॥ అనంతరము ఓ ముని శ్రేష్టులారా! మఱియొక కథను చెప్పుచున్నాను వినుండు. ప్రజలను చక్కగా పరిపాలించు చున్న తుంగధ్వజుడను నొకానొక రాజుగలడు.

శ్లో॥ ఏకదాసవనంగత్వా హత్వాబహువిధాన్పశూన్ ।
ఆగత్యబిల్వ మూలంచ దృష్ట్వా సత్యస్య పూజనమ్ ॥

తా॥ ఆ రాజు ఒకానొకప్పుడు వనమును గూర్చి వెళ్ళి అనేక విధములైన మృగములను జంపి ఒక మారేడు వృక్షమూలమునకువచ్చి సత్యనారాయణమూర్తి యొక్క వ్రతమును జూచెను.

శ్లో॥ గోపాకుర్వంతి సంతుష్టా భక్తియుక్తాస్స బాంధవాః ।
రాజాదృష్ట్వాతు దర్పేణ నగత్వాతం ననామసః ॥

తా॥ గొల్లలు బంధువులతో గూడి సత్యనారాయణ వ్రతమును మిక్కిలి భక్తిశ్రద్ధలతో కూడినవారై సంతోషయుక్తముగ జేయుచున్నారని ఆ రాజు తెలిసికొని గర్వముచేతను ఆ సత్యదేవుని గూర్చి ఆ స్థలమునకు వెళ్ళక్నీ నమస్కరించని వాడాయెను.

శ్లో॥ తతో గోపగణాస్సర్వే ప్రసాదం నృప సన్నిధౌ ॥
సంస్థాప్య పునరాగత్య భుక్త్వాంస్సర్వే యథేప్సితమ్ ॥

తా॥ పిమ్మటగోపాలకులందఱు రాజువచ్చినాడను గౌరవముతో ప్రసాదమును రాజు సమీపము నందుంచి తిరిగి వచ్చి స్వేచ్ఛగా భుజించిరి.

శ్లో॥ తతః ప్రసాదం సంత్యజ్య రాజా దుఃఖమవాపసః ।
తస్యపుత్రశతం నష్టం ధనధాన్యాది కంచయత్ ॥

తా॥ అటుపిమ్మట ఆరాజు ప్రసాదమును పరిహరించి చాలా దుఃఖమును బొందెను. ఆ దుఃఖ మేమనగా నతనికి నూఱుగురు పుత్త్రులు నశించిరి ఇదిగాక ధనధాన్యములు మొదలగునవికూడా నష్టమాయెను.

శ్లో॥ సత్యదేవేనతత్సర్వం నాశితంమమనిశ్చితం ।
అతస్తత్రైవగచ్ఛామి యత్రదేవస్యపూజనం ।
మనసేతివినిశ్చిత్య యయౌగోపాలసన్నిధిమ్ ॥

తా॥ పిమ్మట ఆరాజు సత్యదేవుని ప్రసాదమును విడిచివేయుట చేతనే తనయొక్క పుత్రులును, తనయొక్క ధనములును యావత్తు నశించినవని తెలిసికొని ఆ సత్యవ్రతమును చేయు స్థలమునకు వెళ్లెను.

శ్లో॥ తతోఽసౌసత్యదేవస్య పూజాంగోపగణైస్సహ ।
భక్తిశ్రద్ధాన్వితోభూత్వా చగారవిధినానృపః ॥

తా॥ వారి సమీపమునకు వెళ్ళినతర్వాత ఆ గోపాలకులతో గూడినవాఁడై యారాజు సత్యదేవునియొక్క వ్రతము మిక్కిలి భక్తి శ్రద్ధలతో కూడినవాఁడై కల్పోక్తవిధిగా చేసెను.

శ్లో॥ సత్యదేవప్రసాదేన ధనపుత్రాన్వితోఽభవత్ ।
ఇహలోకే సుఖంభుక్త్వా చాంతేసత్యపురంయయౌ ॥

తా॥ ఈ వ్రతము జేసిన తర్వాత ధన పుత్త్రులతోకూడా కూడినవాడై ఇహలోకంబున సకల సుఖముల ననుభవించి అంతకాలమందు వైకుంఠమును బొందెను.

శ్లో॥ యఇదంకురుతే సత్యవ్రతం పరమదుర్లభం ।
శృణోతిచకథాంపుణ్యాం భుక్తిముక్తిఫలప్రదాం ।
ధనధాన్యాదికంతస్య భవేత్సత్యప్రసాదతః ॥

తా॥ ఎవరు దుర్లభమయిన యీ సత్యవ్రతమును చేయునో

పవిత్రమయిన యీ కథను వినునో వారికి సత్యదేవుని యనుగ్రహము వలన ధనధాన్యాది సంపత్తులు కలుగును.

శ్లో॥ దరిద్రోలభతేవిత్తం బద్ధోముచ్యేతబంధనాత్ ।
భీతోభయాత్ప్రముచ్యేత సత్యమేవనసంశయః

తా॥ దరిద్రుడుగానుండు మనుష్యుడు యీ వ్రతమును జేసి నట్టాయెనా ధనమును బొందును సంకెళ్ళు వేయబడినవాడు చేసి నట్టాయెనా సంకెళ్ళనుండి విడువంబడును. భయముగలవాడు చేసి నట్టాయెనా భయమునుండి విడువఁబడును. నిజము సంశయములేదు.

శ్లో॥ ఈప్సితంచఫలంభుక్త్వా చాంతేసత్యపురంవ్రజేత్ ।
ఇతివఃకథితంవిప్రా స్సత్యనారాయణవ్రతమ్ ॥

తా॥ ఓ మునులారా! ఈవ్రతము నాచరించువారు కోరినకోరి కల ననుభవించి అంత్యకాలంబున వైకుంఠము జేరుదురు. ఈ ప్రకా రము మీకు సత్యవ్రతమును జెప్పితిని.

శ్లో॥ యత్కృత్వాసర్వదుఃఖేభ్యో ముక్తోభవతిమానవః ।
విశేషతఃకలియుగే సత్యపూజాఫలప్రదా ।
కేచిత్కాలంవదిష్యంతి సత్యమీశంతమేవచ ।
సత్యనారాయణంకేచి త్సత్యదేవంతథాఽపరే ॥

తా॥ సత్యవ్రతమును జేసిన మనుష్యుడు సర్వదుఃఖములనుండి విడువఁబడిన వాడగును. ఈవ్రతము కలియుగంబున విశేషఫలము నిచ్చునది. ఈ దేవుని కొందఱు ఈశ్వరుఁడనియు కొందఱు సత్యనారా యణుడనియు, మఱికొందఱు సత్యదేవుడనియు, పిలుతురు.

శ్లో॥ నానారూపధరోభూత్వా సర్వేషామీప్సితప్రదః ।
భవిష్యతికలౌసత్య వ్రతరూపిసనాతనః॥

తా॥ సత్యనారాయణమూర్తి అనేక రూపములను ధరించి

సమస్త జనులకు కోరిన కోరికల నిచ్చువాఁడై కలియుగంబున సత్యవ్రత రూపమును ధరించియుండెను.

శ్లో॥ కథాంవాశృణుయాద్యస్తు పశ్యేద్వావ్రతముత్తమం ।
తస్యనశ్యంతి పాపాని సత్యదేవప్రసాదతః ॥

తా॥ ఈ కథ నెవ్వరు వినుచున్నారో, ఎవ్వరీవ్రతమును జూచుచున్నారో, వారి కందఱికినిగూడ సత్యదేవుని ప్రసాదమువలన సమస్త పాపములు పరిహరింపఁబడును.

శ్లో॥ ఇత్థమాపంచమాంశ్రుత్వా కామ్యాఽకామ్యఫలాన్వితాం।
ప్రసాదమాహాత్మ్యయుతాం కథాంబంధుజనైస్సహ ॥
తతోభోజయితవ్యావై బంధుభిస్సహబ్రాహ్మణైః ।
తతశ్శృణుస్కథాం శేషాం రాత్రిమాప్రేతరావహేత్ ॥

తా॥ ఈ ప్రకారము పంచమాధ్యాయ పర్యంతము కామ్యములయినటువంటిన్ని మోక్షప్రదమయినటువంటిన్ని, ఫలములతోకూడిన అనఁగా కామ్యఫల మోక్షఫలములను జెప్పునట్టి ప్రసాద మహాత్మ్యముతో కూడిన పైకథలను బంధుజనులతో గూడ గూడుకొని విని పిమ్మట బ్రాహ్మణ సమారాధనము బంధుసమారాధనము చేయవలయును పిమ్మట ఆఱవ అధ్యాయము మొదలు మిగిలిన కథలను వినుచు రాత్రిని గడపవలయును.

ఇతి శ్రీ స్కాందపురాణే రేవాఖండే పంచమోఽధ్యాయ స్సమాప్తః.

—: అథ షష్ఠాధ్యాయః :—

శ్లో॥ అథాన్యత్సంప్రవక్ష్యామి శృణుధ్వంమునిసత్తమాః ।
పురారామోవనంయాతో వర్షాణ్యేవచతుర్దశ ॥

తా॥ ఓ మునులారా ! మరియొక కథను చెప్పెద వినుఁడు. పూర్వకాలమందు రాముఁడు పదునాలుగు సంవత్సరములు వనవాసము చేసెను. అది యెట్లనిన

శ్లో॥ న్యవసత్పంచవట్యాంచ ససీతస్సహలక్ష్మణః ।
తత్రైవవసతస్తస్య రామస్యవిదితాత్మనః ।
రావణేనహృతాభార్యా భిక్షురూపధరేణచ ॥

తా॥ రాముడట్లు వనవాసము చేయునప్పుడు సీతాదేవి లక్ష్మణులతోగూడ పంచవటీ క్షేత్రమందుండెను. అచ్చట నుండగా ఆత్మజ్ఞానముగల రామునియొక్క భార్యను రావణుఁడు సన్యాసిరూపమును ధరించి యెత్తుకొనిపోయెను

శ్లో॥ తేనదుఃఖేనరామోఽసౌ మోహమప్యగమత్తదా ।
వ్రజన్జటాయుషంభూమౌ దదర్శవిగతాయుషమ్ ॥

తా॥ ఈరాముఁడు భార్య కనపడకుండుటచేతనయిన దుఃఖముచేత జ్ఞానియయినను లోకానుసరణముచేత సంసారభ్రాంతి కలవాఁడై తన భార్యను వెదకుటకు బయలుద్దేరి మార్గమధ్యమందు చచ్చుటకు సిద్ధముగానున్న జటాయువును జూచెను

శ్లో॥ కబంధోనిహతఃపశ్చాద్భ్రమన్నారణ్యమధ్యగః।
సుగ్రీవేణసమంతస్య సఖిత్వంసమజాయత
వానరాణామనేకాని సాహాయ్యర్థంప్రేషితానిచ॥

తా॥ పిమ్మట సీతను వెతుకుచు అరణ్యమందున్న కబంధుడను రాక్షసుని జంపెను. పిదప సుగ్రీవుడను వానరరాజుయొక్క స్నేహము కలిగి వానివలన పంపఁబడిన వానరసైన్యమును గ్రహించెను.

శ్లో॥ తతోహనుమతాదృష్టా లంకోద్యానేతుజానకీ
రామస్యాజ్ఞాం నివేద్యాథ దూతకర్మమహత్కృతమ్॥

తా॥ పిమ్మట నాసేనలో నొకడయిన హనుమంతుడు లంకాపట్టణము ప్రవేశించి ఉద్యానవనమందు సీతాదేవిని జూచెను. ఆ ప్రకారము సీతనుగూర్చి యింకా శత్రుబలాబలములను దెలిసికొనుట మొదలగు కార్యములు భటుఁడు చేయవలసిన కర్మము చేసెను.

శ్లో॥ సమేత్య రామస్యపున స్సర్వంతత్రనివేదితం ।

అథశ్రుత్వారామచంద్రో వాక్యతశ్చహనూమతః ।

తా॥ పిమ్మట తిరిగివచ్చి రామునికి ఆలంకయందున్న సంగతుల నన్నిటిని జెప్పెను. పిధప రాముడా సంగతులు విని హనుమంతుని వాక్యప్రకారము.

శ్లో॥ సుగ్రీవప్రముఖై స్సార్థం ప్రస్థానం సమరోచయత్ ।
సగత్వాశనకై స్తీరం తతోసదనదీపతేః ॥

తా॥ సుగ్రీవుఁడు మొదలయిన వానరులతో మెల్లగా సముద్ర తీరము చేరెను.

శ్లో॥ దృష్ట్వాతుదుస్తరం రామో విస్మితోఽభూద్విశేషతః ।
ప్రోత్ఫుల్లనయనో భూత్వా లక్ష్మణం వాక్యమబ్రవీత్ ।

తా॥ అటుపిమ్మట సముద్రమును దాట నశక్యమైన దానిగా దెలిసికొని మిక్కిలి యాశ్చర్యము గలిగిన లక్ష్మణునితో నొకానొక వాక్యమును బలికెను.

శ్లో॥ సౌమిత్రే కేన పుణ్యేన తరిష్యే వరుణాలయమ్॥

తా॥ ఓలక్ష్మణా! యేపుణ్యముచేత నీ సముద్రము దాటగలను.

లక్ష్మణః॥ శ్లో॥ ఆదిదేవ స్త్వమేవాసి పురాణపురుషోత్తమ॥

తా॥ ఇట్లని రాముఁడు పలుకగా లక్ష్మణుఁడు చెప్పుచున్నాఁడు ఓ రామా! నీవే ప్రధాన పురుషుఁడవు, నీవే సనాతన పురుషశ్రేష్ఠుఁడవు, నీకు తెలియనిదేమున్నది. అయినను నన్నడిగితివి గావున చెప్పెదను వినుము.

శ్లో॥ బకదాల్భ్యముని శ్చాత్ర మహానాశ్రమ మధ్యగః ।
అస్మాత్థానాద్యోజనార్ధ మాశ్రమస్తస్యరాఘవ ॥

తా॥ ఓ రాముఁడా! యిచ్చట బకదాల్భ్యుఁడను మహర్షి యొక్క ఆశ్రమము గలదు. ఆ యాశ్రమము నిచ్చటికి రెండు క్రోసులుండును.

శ్లో॥ అనేనదృష్టాబహవో బ్రహ్మణో రఘునందన ।
తత్పృచ్ఛత్వారాజేంద్ర పురాణం మునిపుంగవమ్ ॥

తా॥ ఓ రాఘవా ! యీ బకదాల్భ్యమునిచేత ననేక బ్రహ్మ కల్పములు జూడఁబడినవి కనుక అనేక రామావతారములను కూడ చూచినవాఁడు. కనుక ప్రాచీనుడైన యీ మునిని నడుగుము.

శ్లో॥ ఇతివాక్యంతతశ్శ్రుత్వా లక్ష్మణస్యాఽతిశోభనం ।
జగామరాఘవోద్రష్టుం బకదాల్భ్యం మహామునిమ్॥

తా॥ అనంతర మీప్రకారము చెప్పబఁడిన లక్ష్మణుని మంచి మాటనుగ్రహించి ఆ బకదాల్భ్యుని చూచుట కా యాశ్రమమునకు వెళ్ళెను.

శ్లో॥ సనామ మునినాపృష్టః కుతో రామ సమాగమః ।
ఏవముక్తస్తు మునినా రామోవాక్య మథాబ్రవీత్ ॥

తా॥ ఆశ్రమమునకు వెళ్ళి బకదాల్భ్యునికి నమస్కరించి వానిచే నీవు ఎందుకై వచ్చినావని అడుగఁబడి ఆ మునికి తిరుగ నుత్తరమిచ్చెను.

శ్లో॥ త్వత్ప్రసాదా దహంవిప్ర తీరంనదనదీపతేః ।
ఆగతోఽస్మిససైన్యోఽద్య లంకాం జేతుంసరాక్షసామ్।

తా॥ నేను నీ యనుగ్రహమువల్ల రాక్షసులతోగూడి లంకా పట్టణమును జయించుటకు సేనలతోగూడ సముద్రతీరమునకు వచ్చి యుంటిని.

శ్లో॥ భవత్ప్రసాదాదుదధిం తరిష్యామిసచాన్యదా ।
తదుపాయంవదమునే ప్రసాదంకురుసువ్రత॥

తా॥ ఓ మంచి ప్రవర్తనగల బకదాల్భ్యమునీ ! నీయనుగ్రహమువల్ల సముద్రము దాటవలయును గాని లేనియెడల దాట నలవి కాకున్నది. కనుక నాయందనుగ్రహించి దాటు నుపాయము సెలవిమ్ము.

శ్లో॥ ఏతస్మాత్కారణాద్విప్ర త్వత్సమీపముపాగతః ।
ఇత్యుక్తోరామచంద్రేణ మునిః ప్రోవాచసాదరమ్॥

తా॥ ఈ హేతువువల్ల నీ సమీపము చేరితినని రామునిచే విన్నవింపఁబడిన వాఁడై వకదాల్భ్యముని తిరిగి ప్రత్యుత్తరమాదరణతో పలికెను.

శ్లో॥ శృణురాఘవ వక్ష్యామి సర్వదుఃఖ వినాశనం ।
ఏకాగ్రమానసోభూత్వా వ్రతమే తత్సమాచర॥

తా॥ ఓ రామా! సమస్త దుఃఖ నాశకరమగు వ్రతము నొక దానిని చెప్పెద, స్థిరచిత్తముకలిగి చేయువలెను.

శ్లో॥ సత్యనారాయణోవిష్ణు ర్వాంఛితార్థఫలప్రదః ।
తస్మైనపూజనాద్రామ విజయస్థో భవిష్యసి॥

తా॥ సత్యనారాయణ రూపుఁడైన విష్ణుమూర్తి సమస్త కోటికలనిచ్చువాఁడు ఆదేవుని నీవు తప్పక పూజించిన జయము కలుగును.

శ్లో॥ నిస్సంశయం సముద్రంత్వం తరిష్యసిసవానరః ।
తద్వ్రతోక్తవిధానేన పూజయస్వసకృత్రిణః॥

తా॥ నిశ్చయముగా నీవీ యగాథమయిన సముద్రము దాట గలవు ఆ వ్రతమునకు చెప్పిన విధితో లక్ష్మణునితో కూడిన వాడవయి పూజింపుము.

శ్లో॥ సంక్రాంతిదివసేప్రాప్తే కుంభమేకంతుకారయేత్ ।
హేమం వారాజతంవాపి తామ్రంవాప్యథమృణ్మయమ్॥

తా॥ సంక్రాంతి దినము వచ్చినపుడు బంగారపుదయినా, లేక వెండిదయినా, లేక రాగిదయినా, లేక మట్టిదయినా ఒక కలశమును చేయించవలెను.

శ్లో॥ స్థాపయేద్ద్యోతితం కుంభం జలపూర్ణంస పల్లవం ।
తస్యోపరిన్యసేద్దేవం హైమం నారాయణం ప్రభుమ్॥

తా॥ ప్రకాశించుచున్న యీ కలశమును జలపల్లవములతో గూడ స్థాపించి ఆ కలశముమీద సమర్థుడయిన సత్యనారాయణ దేవుని బంగారు ప్రతిమను నుంచవలయును

శ్లో॥ సాయంకాలే శుచిర్భూత్వా నద్యాం స్నానం సమాచరేత్ ।
నిశ్చలం స్థాపయేత్కుంభం గంధమాల్యానులేపనైః ॥

తా॥ సాయంకాలమందు పరిశుద్ధుండై నదియందు స్నానము చేసి గంధముచే తను, పుష్పమాలికలచేతను నలంకరించి నిశ్చలమైన మనస్సుతో సత్యదేవుని పూజించవలెను.

శ్లో॥ దాడిమైర్నారికేళైశ్చ పూరయేచ్చవిశేషతః ।
నవధాన్యైరథస్థస్య మంటపంకారయేద్బుధః ॥

తా॥ ఆకలశమును దాడిమ్మ ఫలములచేతను, కొబ్బరికాయ చేతను నలంకరించి ఆ కలశముయొక్క క్రిందిభాగమునందు నవధాన్యముల చేత మంటపమును నిర్మించవలెను.

శ్లో॥ వస్త్రయుగ్మేనసంవేష్ట్య నవరత్నైశ్చశోభితే ।
తస్మిన్కుంభేస్య సేద్దేవం ప్రతిష్ఠాం చ సమాచరం॥

తా॥ నవరత్నములతో కూడిన ఆ కలశమునందు రెండు వస్త్రములను చుట్టి సత్యదేవుని ప్రతిమనుంచి ప్రాణప్రతిష్ఠను చేయవలెను.

శ్లో॥ గంధైర్ధూపైశ్చదీపైశ్చ నైవేద్యైర్వివిధైస్తథా ।
పూజయిత్వాకథాంశ్రుత్వా వాంఛితం ఫలమాప్నుయాత్॥

తా॥ ఆదేవుని గంధధూపదీప నైవేద్యములచే పూజించి సత్యవ్రతకథను వినినయెడల కోరిన కోరికలను బొందును.

శ్లో॥ రాత్రౌజాగరణంకృత్వా నృత్యగీతాదికారయేత్ ।
ప్రాతరుత్థాయమేధావీ మార్తాండ స్యోదయేసతి॥

తా॥ రాత్రియందు మేలుకొని నృత్యము గానము మొదలైన వానిచే కాలము గడుపవలయును. ప్రాతః కాలమందు లేచి సూర్యుం డుదయించుచుండగా.

శ్లో॥ గంధపుష్పాక్షతైస్సమ్య క్పూజయిత్వాయథావిధి ।
ప్రతిమాంస్వర్ణకుంభంచ ప్రదద్యాద్బ్రాహ్మణాయచ॥

తా॥ గంధపుష్పాక్షతలచేత యథావిధిగా పూజించి, సత్యనారాయణ ప్రతిమనున్నూ, బంగారు కలశమునున్నూ బ్రాహ్మణుని కీవ్వవలెను.

శ్లో॥ కుంభేన సహరాజేంద్ర మహాదానానివాపయేత్ ।
అనేన విధినారామ పూజయస్వలక్ష్మణః ॥

తా॥ ఓ రాజశ్రేష్ఠుండయిన రామా! తర్వాత కలశముతో కూడా షోడశ మహాదానములను జేయించవయును. ఈ చెప్పిన విధిగా లక్ష్మణునితో గూడ సత్యదేవుని పూజించుము.

శ్లో॥ కురువ్రతం ప్రయత్నేన విజయస్తోభవిష్యసి ।
ఇతిశ్రుత్వాతతో రామః యథోక్తమకరోత్తదా॥

తా॥ ఓ రామా! నీకు జయము కలుగును. ఈ వ్రతమును తప్పక చేయుమని బకదాల్భ్యుండు చెప్పిన విధిని విని తర్వాత రాముని చెప్పిన రీతిగా వ్రతమును అప్పుడే చేసెను

శ్లో॥ కృతేవ్రతేన విజయః బభూవ రఘునందనః ।
ప్రాప్తాసీతాజితాలంకా పౌలస్త్యోనిహతోరణే॥

తా॥ ఆ బకదాల్భ్యుడీ చెప్పిన రీతిగా రాముండు వ్రతమును జేసి జయము గలవాడాయెను. అది యెదనంగా, రావణుని జయించి లంకాపట్టణమందు సీతాదేవిని బొందెను.

శ్లో॥ అనేన విధినావిప్రాయే కుర్వంతి వ్రతోత్తమం ।
పఠనాచ్ఛ్రవణాచ్చైవ విజయం ప్రాప్నుయుర్ధ్రువమ్॥

తా॥ ఈప్రకారమీ సత్యనారాయణ వ్రతము నెవరు చేయుదురో, విందురో పఠించెదరో వారు నిశ్చయముగా జయమును బొందగలరు. సమస్త పాపములు పోవును.

ఇతి షష్ఠోఽధ్యాయ స్సమాప్తః

—♦ అథ సప్తమోఽధ్యాయ ప్రారంభః.

శ్లో॥ శృణుధ్వంమునయస్సర్వే పునర్వైవకృతంభువి ।
ద్వాపరస్యయుగస్యాదౌ పురామాహిష్మతీపురీ॥

తా॥ ఓ శౌనకాది మునులారా ! తిరిగి భూలోకమందెవనిచే చేయఁబడినదో దానిని మీరందఱు వినవలెను. పూర్వకాలంబున ద్వాపరయుగము ప్రారంభమగు చుండగా మహిష్మతియను నొక పట్టణము గలదు.

శ్లో॥ తస్యాం మహీజితో రాజా ఖ్యాతం రాజ్యంచకారహ ।
తతోఽస్యవసత ప్రాప్తః కాలోబహుతరోగతః ॥

తా॥ ఆ పట్టణమందు మహీజిత్తను రాజు ప్రసిద్ధిగ రాజ్యము చేయుచుండెను. అట్లు రాజ్యము చేయుచుండగా తనదీర్ఘమయిన పూర్వజన్మార్జితమయిన ఆయుర్దాయము చాలవఱకు గడచినది.

శ్లో॥ దృష్ట్వాత్మానం ప్రవయసం రాజాచింతాకులోఽభవత్ ।
జనాన్నాహసభామధ్యే విషణ్ణవదనోవచః ॥

తా॥ రాజు తన దేహమును జీర్ణమయిన దానిగ తెలిసికొని దుఃఖముగల వాఁడై, వాడిన ముఖముగలవాఁడై సభామధ్యమందు జనులను గూర్చి యొక వాక్యమును బలికెను.

శ్లో॥ ఇహజన్మ నిభోలోకా నమయాపాతకం కృతం ।
అన్యాయోపార్జితం విత్తం విత్తకోశేమమాద్యన॥

తా॥ ఓ జనులారా ! ఈ జన్మమందు నేనేమియు పాపముచేసి యుండలేదు. అన్యాయముగా సంపాదించిన ధనమయినా ధనాగార మందు నిలువచేసి యుండలేదు.

శ్లో॥ బ్రాహ్మణస్యక్వచిద్ద్రవ్యం నగృహీతం మయాబలాత్ ।
దుష్టేషుపాతితో దండో నాదండ్యేషుకదాచన॥

తా॥ ఆ పాపము లేకుండుటచే వివరించుచున్నాడు. (నవిషం విషమిత్యాహు ర్బ్రహ్మస్వం విషముచ్యతే) యను న్యాయముచేత

బ్రాహ్మణుల ద్రవ్యము విధిచోదితమయిన షడ్భాగాదికము తప్ప యితరముగా నెప్పుడు గ్రహించబడలేదు. దుష్టశిక్షణ శిష్టరక్షణ యను రాజధర్మముచే దుష్టులే శిక్షించబడిరి. గాని సత్పురుషుల నెప్పుడు శిక్షించిన వాడనుగాను

శ్లో॥ ఇత్యేవం వ్రజతో మార్గే ధర్మయుక్తే ద్విజోత్తమాః ।
కస్మాన్మమగృహే పుత్రో నజాత స్తద్విమృగ్యతామ్॥

తా॥ ఓ బ్రాహ్మణ శ్రేష్ఠులారా! యీ ప్రకారము ధర్మ మార్గమందు నడుచుచున్న నాకు, పుత్రుడు కలుగకుండుటకు కారణ మును విచారించుడని రాజు సభయందు పలికెను.

శ్లో॥ ఇతిరాజ్ఞోవచశ్శ్రుత్వా సప్రజాస్సపురోహితాః ।
మంత్రయిత్వా నృపహితం జగ్మశ్చవిజనం వనమ్॥

తా॥ ఈప్రకారము పలికినరాజు పలుకులువిని సభాజనులు పుత్ర మిత్ర పురోహితులతో గూడి రాజుకు శ్రేయస్సు యెట్లు కలుగునని యాలోచించి జనరహితమయిన యరణ్యమునకు వెళ్ళిరి.

శ్లో॥ నృతేర్హితమిచ్ఛంతో దదృశుర్మునిసత్తమం ।
నిరాహారంజితాత్మానం జితక్రోధం సనాతనం॥
లోమశం ధర్మతత్వజ్ఞం సర్వశాస్త్ర విశారదం ।
దీర్ఘాయుషం మహాత్మాన మనేకబ్రహ్మసంయుతమ్॥

తా॥ ఆ జనులు వనమునకువెళ్ళి రాజక్షేమమును కోరినవారు గనుక దానికి తగినట్టుగా ఆహారము లేనివాడును, ధర్మములను శాస్త్రములను దెలిసినవాడును, జితేంద్రియుడును, నసేక బ్రహ్మ కల్పములు చూచిన వాడునైన లోమశుడను నొక మహామహిమగల మునిశ్రేష్ఠుని జూచిరి.

శ్లో॥ కల్పేకల్పేగతేతస్య చైకలోమగతోఽభవత్ ।
తస్మాల్లోమశనామాఽసౌ త్రికాలజ్ఞో మహామునిః॥

తా॥ ఆ మహామహునకు నొక బ్రహ్మకల్పము వెళ్ళినట్టుగా

వాకరోమము నశించునుండును. అట్లు నశించుటచే త్రికాలమును గుర్తెరిగిన యీ మహాత్ముని లోమశుడను పేరుగలవాడాయెను

శ్లో॥ తం దృష్ట్వా హర్షితాస్సర్వే జగ్ముస్తస్య చ సన్నిధిం।
గతోగత్వానమః కృత్వా యథార్హం వివిశుశ్చతే॥

తా॥ ఆ ప్రజలు లోమశుని జూచి సంతోషము గలవారై దగ్గఱచేరి పిదప నమస్కరించి వారివారికి తగిన యాసనముల నలంకరించి యుండిరి.

శ్లో॥ వినయావనతాస్సర్వే ఊచుశ్చైవం పరస్పరం।
రాజ్ఞోభాగ్యవశాదేవ ప్రాప్తోఽయం మునిసత్తమః॥

తా॥ వారందరారీతిగా నాసనముల నలంకరించి వినయయుక్తులై తమలో తాము మన ప్రభువుయొక్క అదృష్టమువల్ల నిట్టి మహాత్ముడయిన ముని మనకు లభించినాడని సంభాషించుకొనిరి.

లోమశః॥ శ్లో॥ కిమర్థమిహసం ప్రాప్తాః కథయధ్వంతు కారణం।
మమదర్శన సహ్లాదా న్మాంస్తువంతో భృశంనుకిమ్॥

తా॥ లోమశుండు వచించుచున్నాడు. మీరెందుకై యిచ్చటకు విచ్చేసినారో చెప్పుడు నన్నుచూచి మిక్కిలి సంతోషముతో స్తోత్రము చేయుచున్నారెందువల్ల.

శ్లో॥ అసంశయం కరిష్యామి భవతాం యన్మనోగతం।
పరోపకృతయేజన్మ మాదృశానాం నసంశయః॥

తా॥ సంశయములేక మీ మనస్సునందున్న కోఱికల నెఱవేర్చెద. మావంటి పురుషుల జన్మ పరుల కుపకారముచేయుటే ముఖ్యమైన ప్రయోజనముగా గలది గదా నెను.

జనాః॥ శ్లో॥ శ్రూయతామభిధాస్యామో యదర్థమిహచాగతాః।
సంశయచ్ఛేదనార్థాయ తవసన్నిధిమాగతాః॥

తా॥ ఓ లోమశ మహామునీ! మేము మీయొద్దకు వచ్చిన పనిని జెప్పెదము. కొంత సంశయముగల వారమై మీవంటివారివల్ల

ఆ సంశయము తీరునను కోరికతో మీ సాన్నిధ్యము చేరినాము.

శ్లో॥ పద్మయోనేః పరతరః త్వత్తః శ్రేష్ఠోనవిద్యతే ।
అతః కార్యవశాత్ప్రాప్తా స్సమీపం భవతోవయమ్॥

తా॥ నీవు బ్రహ్మకన్న ప్రాచీనుడవు. నీకన్న ప్రాచీనులు యోగ్యులు నీలోకమందు లేరు కావున నొక కార్యావసరముచే మీ సాన్నిధ్యము చేరుట కలిగినది.

శ్లో॥ మహీజిన్నామరాజాఽస్తి పుత్రహీనస్తుసాంప్రతం।
వయం తస్యప్రజాబ్రహ్మ న్నృతవత్తేనపాలితాః॥

తా॥ ఆకార్యమేమనిన మహీజిత్తను నొకరాజు పుత్రులులేని వాఁడై "అపుత్రస్య గతిర్నాస్తి" యను వాక్యము ననుసరించి పుత్రులు లేనందున పుమను నరకమును దాటించువారు లేరుగదా యని దుఃఖసముద్రమందు మునిగియున్నవాడు. మేము వానిచే పుత్రప్రేమచే పరిపాలించబడిన వాని రాజ్యమందుండు జనులము.

శ్లో॥ తంపుత్రరహితంద్రృష్ట్వా తస్యందుఃఖేనదుఃఖితా ।
తపఃకర్తుమిహాయాతా మతింకృత్వాతునైష్ఠికీమ్ ॥

తా॥ మేమట్లుపుత్రదుఃఖము గల రాజును చూచి రాజుయొక్క సత్య సత్యపరిపాలనచే ననురక్తులమయి యతని దుఃఖముగా తలచుకొని కృత జ్ఞతనుజూపుటకై మేముతపస్సుజేసి రాజునకు పుత్రసంతతిని కలుగజే యుదమను స్థిరమైన తలంపుతో నీవనము జేరితిమి.

శ్లో॥ తత్వ్ర్యభాగ్యవశాద్దృష్టో హ్యస్మాభిస్త్వంద్విజోత్తమ ।
మహతాందర్శనేనైవ కార్యసిద్ధిర్భవేన్నృణామ్॥

తా॥ మహారాజుయొక్క పూర్వార్జితపుణ్యముచే ఓబ్రాహ్మణశ్రే ష్ఠుఁడా!నీవు చూడబడితివి గదా ఇట్టి మహానుభావుల దర్శనము కార్య మును తప్పక నొసగూర్చుట లోకవిదితమే గదా.

శ్లో॥ ఉపదేశంవదమునే రాజ్ఞః పుత్రోయథాభవేత్ ।
ఇతితేషాంచవ్రచ్ఛ్రుత్వా ముహూర్తంధ్యానమాస్థితః ॥

తా॥ కావున ఓమహానుభావా ! మారాజునకెట్లు సంతానము

కలుగునో యటువంటి యొకానొక యుపదేశము జేసిన యెడల దాని ననుష్ఠించి రాజునకు కృతజ్ఞతను చూపెదమని పలికిన ప్రజల పలుకులాలకించి కొంతతడవు ధ్యానము జేసెను.

శ్లో॥ ప్రత్యువాచమునిర్జ్ఞాత్వా తశ్యజన్మపురాతనమ్॥

తా॥ అట్లు ముని కొంతకాలము ధ్యానించి ఆరాజుయొక్క పూర్వజన్మ వృత్తాంతము తెలిసికొని తిరుగ నుత్తరమిచ్చెను.

లోమశః॥ శ్లో ॥ పూర్వజన్మని వైవశ్యోఽయం ధనహీనోనృశంసకః।
వాణిజ్యనర్మనిరతో గ్రామాద్గ్రామాంతరంభ్రమన్॥

తా॥ ఓ జనులారా ! ఈరాజు వెనుకటిజన్మ యందుదుష్ప్రవృత్తి గల దరిద్రుడైన యొక వర్తకుఁడు. వర్తకమందలి నేర్పుకలవాడై యొక గ్రామమునుంచి మరియొక గ్రామము తిరుగువాఁడై.

శ్లో॥ జ్యేష్ఠమాసేసితేపక్షే ద్వాదశ్యాందివసేతదా ।
మధ్యస్థేచదివానాథే గ్రామాభ్యాసేజలాశయే ॥

తా॥ జ్యేష్ఠమాస శుక్లపక్ష ద్వాదశిరోజు మధ్యాహ్నము ఒకానొక గ్రామసమీపమందొకానొక సరస్సమీపమునకు చేరినవాఁడై యుండగా.

శ్లో॥ అకృత్రిమజలంద్రుష్ట్వా జలపానమనోరథా ।
సద్యఃప్రసూతాసవత్సా ధేను స్తత్రసమాగతా ॥

తా॥ ఆమడుగు సమీపమునకుఅప్పుడే ప్రసవించినదై దూడతో కూడినదై స్వచ్ఛమైన యామడుగునందుండు జలము జూచి దప్పికొని త్రాగునిచ్ఛగలదై యాసరస్సు సమీపమునకుఁ జేరెను.

శ్లో॥ తృష్ణాతురాంనిదాఘార్తాం తస్మిన్పాతుంజలంగతాం ।
పిబతీంవారయిత్వాఽసౌ పశ్చాత్తో యంపపౌవణిక్ ।

తా॥ ఎండచే చాలడస్సినదై యామడుగు నందుండు జలము పానముజేయు నభిప్రాయముగలదై త్రాగుచున్న గోవు నావల తరిమి తా నా మడుగున నుదకపానమునుచేసిన పాపిసుమా యీావర్తకుఁడు.

శ్లో॥ కుబుద్ధిస్తేనపాపేన పుత్రహీనోనృపోఽభవత్ ।
కస్యజన్మనఃపుణ్యా త్ప్రాప్తంరాజ్యమకంటకమ్ ॥

తా॥ అట్టి చెడుబుద్ధిగల యావర్తకుడు పూర్వార్జితమైన యా పాపముచేత పుత్రులేని రాజ జన్మకలవాఁడాయెను. అట్టిపాపికి రాజ్య మెట్లు వచ్చెనంటే తత్పూర్వజన్మార్జిత మైన పుణ్యవిశేషముచేఁ గలిగిన జెప్పెను.

జనాః॥శ్లో॥ పుణ్యాత్పాపంక్షయంయాతి పురాణంశ్రూయతేమునే ।
పుణ్యోపదేశంకథయ తేనపాపక్షయోభవేత్ ॥

తా॥ అయ్యా! పుణ్యముచేసినయెడల పాపమునశించునని పెద్దలు పురాణములయందు వచించిరి గదా. ఆవాక్యము ననుసరించి నాకు పుణ్యము కలుగ 'నుపదేశము చేసిన యెడల నాపుణ్యముచే పూర్వజన్మార్జితమైన రాజుచేసిన పాపము నశించునని ప్రజలు నుడివిరి.

లోమశః॥శ్లో॥ ఏకాగ్రమానసోభూత్వా సత్యస్యవ్రతమాచరేత్ ।
వ్రతస్యాస్యప్రభావేన పుత్రవాన్సభవిష్యతి ॥

తా॥ ఆప్రజల పలుకులాలకించి లోమశ మహాముని ఓ జనులారా! యారాజు స్థిరచిత్తుఁడై సత్యనారాయణ వ్రతముచేయనగునట్లు చేసినచో నావ్రత ప్రభావముచే పుత్రవంతుఁడగును.

శ్లో॥ వ్రతపుణ్యంప్రదాతవ్యం యుష్మాభిస్తుకృతవ్రతైః ।
ఏవంశ్రుత్వాతతోవాక్యం ప్రణమ్యద్విజసత్తమమ్ ॥

తా॥ రాజసుడైన యరాజట్లు చేయనొల్లనిచో మీరావ్రతము చేసి దానివల్ల కలిగిన పుణ్యము నారాజున కర్పింపుడు అనిపలికిన ముని పలుకు లాకర్ణించి యామునిశ్రేష్ఠుని గూర్చి నతులొనర్చిరి.

శ్లో॥ జగ్ముస్తేస్వపురంపశ్చా ద్రాజ్ఞోఽర్థేవ్రతముత్తమం ।
కృత్వాసర్వేతత్రపుణ్యం తస్మైరాజ్ఞేదదుర్జనాః ॥

తా॥ పిమ్మట తమపట్టణమునుగూర్చి వెళ్ళిరి. వెళ్ళినతక్షణము, ఆప్రజలు రాజునుద్దేశించి సత్యనారాయణ వ్రతమాచరించి యారాజునకర్పించిరి.

శ్లో॥ దత్తేపుణ్యేతురాజ్ఞీచ గర్భమాధత్తశోభనం ।
పరిపూర్ణేతుతత్కాలే సాతుపుత్రమజీజనత్ ॥

తా॥ అట్లు ప్రజలు పుణ్యమును సమర్పించిన వెంటనే పట్టపు

దేవిగర్భము దాల్చినదయి దశమాసము పూర్తియైన వెనుక పుత్రు నొకని కనెను.

శ్లో॥ వ్రతప్రభావాత్పుత్రస్య ప్రాప్తారాజ్ఞోనరోత్తమాః ।
పూర్ణిమాయాంతు సంక్రాంతా వేకాదశ్యాంతథైవచ ।
కృత్వావ్రతం తేపత్యస్య చాంతేసత్యపురంయయుః ॥

తా॥ ఆవ్రతమహిమ తే పుత్రుడు కలిగిన రాజును దృష్టాంతముగా గ్రహించి అది మొదలుఆప్రజలు మరణాంతమువరకు పూర్ణిమ సంక్రాంతి ఏకాదశీ మొదలగు పర్వములయందా వ్రతము చేసివైకుంఠమునకు బొందిరి.

శ్లో॥ఏతద్వఃకథితంవిప్రాః సత్యస్యవ్రతముత్తమం ।
యత్కృత్వాపురుషాణాం ప్రాప్యతేఫలమీప్సితమ్ ॥

తా॥ ఓ శౌనకాది మహామునులారా ! ఏవ్రతముచేత పురుషుడు కోటికల నొందునో అట్టి సత్యనారాయణ వ్రతము మీకు నాచే చెప్పబడినది.

ఇతి సప్తమోఽధ్యాయ స్సమాప్తః.

—౦ అథ అష్టమోఽధ్యాయ ప్రారంభః. ౦—

శ్లో॥ అథాన్యాంసంప్రవక్ష్యామి కథాంపాపౌఘనాశినీం ।
శృణుధ్వంమునయస్సర్వే పుణ్యాంపరమపావనీం ॥

తా॥ ఓ శౌనకాదిమహామునులారా ! పాపములను బోద్రోట్టు పవిత్రమైన మఱియొక కథను చెప్పెదను వినుడు.

శ్లో॥ కదాచిత్కౌశికీతీరే దుష్టబుద్ధిరితిశ్రుతః ।
కశ్చిత్కిరాతచిత్తోఽస్తి నిర్గుణోమానవాధమః ॥

తా॥ ఒకానొక కాలమందు కౌశికీనది ఒడ్డున సుగుణములులేని మనుష్యాధముడైన దుష్టబుద్ధియను పేరుగల యొకానొకదుర్మార్గుడు కలడు.

శ్లో॥ విద్యాహీనో దరిద్రశ్చ నిత్యం చరతి పత్తనే ।
ఏవంవిధోఽప్య సౌమూఢో ధనార్జన ముపాయవిత్ ॥

తా॥ మూఢుఁడైన యీ దుష్టబుద్ధి యనువాఁడు విద్యాధనము లులేనివాఁడై సనుధనమును సంపాదించు నుపాయమును మాత్రము తెలిసిన వాఁడై ధనసంపాదన నిమిత్తము ప్రతి పట్టణమందు దిరుగు చుండెను.

శ్లో॥ అన్యాయోపార్జిత విత్తం గోటిద్వయము పేయువాౕ ॥
దానధర్మ విహీన స్సద్రవ్యార్జన పరోభవత్ ॥

తా॥ ఆ దుష్టబుద్ధియనువాఁడు అన్యాయముగా రెండు కోట్ల ద్రవ్యమును సంపాదించిన్ని, దానధర్మములను చేయుట యందాసక్తి లేకనే యింకను ద్రవ్యమును సంపాదించుట యందే యభిప్రాయము కలవాఁడై యుండెను.

శ్లో॥ దైవతారాధనం లోకే మూఢాః తుర్వంత్య పండితాః ।
సత్యనారాయణం దేవం యజంత పరమాద్భుతం ॥

తా॥ మూఢులు జ్ఞానము లేక లోకములో దేవతారాధనము చేయుచున్నారు. ఈ సత్యనారాయణుని పూజించుట చాల ఆశ్చ ర్యముగానున్నది.

శ్లో॥ బుద్ధిహీనాశ్చతే సర్వే ద్రవ్యం వ్యర్థంత్యజంతిహా ।
దేవతారాధనే నైవ ధనప్రాప్తిః కథంభవేత్ ॥

తా॥ ఈ దేవతారాధనము చేయు మూఢులందఱు జ్ఞానము లేక ద్రవ్యమును వృథాగా వ్యయము చేయుచున్నారు. ఈ దేవతా రాధనము వల్ల ధనలాభము ఎట్లు కలుగును.

శ్లో॥ భూయోనుస్సర్వ లోకాశ్చ ధనవంత స్తథాసతి ।
మయాపూజా కృతాకస్య దేవస్య సుదృఢం సదా ॥

తా॥ దేవతా పూజ వల్ల ధనము కలిగే యెడల లోకము ధనము గలవియే యగును. నేను ధనవంతుడ నగుటకు నేనే దేవ్రుని పూజన్ను బాగుగా చేసితిని.

శ్లో॥ త్వయాచారాధి తస్సత్యం సత్యనారాయణప్రభుః ।
దదాతి ధనమే తత్తైనోచేద్ద్రవ్యం కథంభవేత్ ॥

తా॥ నీచేత సత్య నారాయణ మూర్తిః పూజించ బడియెనో? ఈ ధనము కలుగ జేసినాడు అట్లుకాని యెడల నీకు ద్రవ్యము యెట్లు కలుగునని యన్నట్లయితే.

శ్లో॥ పశ్యామి సత్యమాహాత్మ్యం మద్విత్తం నాశితం యది ।
దుష్టబుద్ధి కరోతీతి సత్యహేళన మస్వహమ్ ॥

తా॥ ఆ సత్యనారాయణ మూర్తిః నాద్రవ్యము నశింప జేసి నట్లయితే అతని మహాత్మ్యము చూచెదనని దుష్టబుద్ధి ప్రతి దినము సత్యనిందంచేయుచుండెను.

శ్లో॥ ఏతస్మిన్నంతరే దుష్టబుద్ధేర్మతి రథాభవత్ ।
వాణిజ్యార్థం సస్త్యైన్యోహం వ్రజామి విషయాంతరం ॥

తా॥ ఈ విధముగా సత్యదేవుని హేళన చేయు కాలమందు సపరివారము దేశాంతరమునకు వర్తకము కొఱకు వెళ్ళవలయునను బుద్ధి దుష్టబుద్ధికి గలిగినది.

శ్లో॥ ఇతినిశ్చిత్య మనసా ప్రయాణమకరోత్తదా ।
వృభభాన్భార వాహాంశ్చ శకటాన్విత్త పూరితాః ।
వివిధాః రత్నసంఘూతాః ఆదాయానంత ధీరయమ్ ॥

తా॥ ద్రవ్యమును సంపాదించుటయందే బుద్ధిగల యా దుష్ట బుద్ధి యీ ప్రకారము మనస్సుచే నిశ్చయించినవాడై తత్క్షణమందే బఱువు మోయగల యెద్దులతోను బండ్లతోను అనేక రత్నసమూహ ములను తీసికొని దేశాంతరములను గూర్చి ప్రయాణమాయెను

శ్లో॥ విక్రీయసర్వరత్నాని తత్ర తత్ర మహోత్యసౌ ।
అమితం ద్రవిణం ప్రాప్య పరానందమ వాప్నుయాత్ ॥

తా॥ ఈ దుష్టబుద్ధి గొప్పవెలగల యారత్నములను అచ్చటచ్చ టవిక్రయించినవాడై అందువలన విస్తార ధనమును బొంది మిక్కిలి సంతోషించెను.

శ్లో॥ ఏతస్మిన్నంతరేత్ర కశ్చిద్బ్రాహ్మణ సత్తమః ।
వ్రతంచసత్య దేవస్య చకారమతి మాన్శుచిః ॥

తా॥ వర్తకము కొఱకు దేశాంతరము తిరుగుకాలమందచ్చట ఒకానొక బ్రాహ్మణ శ్రేష్ఠుఁడు జ్ఞానముగలవాఁడై పరిశుద్ధుడయి సత్య నారాయణ మూర్తి యొక్క వ్రతమును జేసెను.

శ్లో॥ వ్రతం ద్రష్టుమనాహూతాః కేచిదాయాంతిమందిరం ।
ఆహూతాః కేచిదాయాంతి పారమార్థికయాధియా ॥

తా॥ ఆ బ్రాహ్మణుని గృహమునకు సత్యనారాయణ వ్రతము జూచుటకు అందఱుపిలువబడినవారై కపటములేనిబుద్ధితో వచ్చుచుండిరి.

శ్లో॥ ప్రార్థితో దుష్టబుద్ధిస్తు నాయాతి సపదిద్విజాః ।
అనాగతోఽపిసత్యస్య హేళనం కృతవానితి ॥

తా॥ ఈ దుష్టబుద్ధి యా బ్రాహ్మణునిచే ప్రార్థన పూర్వకముగా పిలువఁబడియు వెళ్ళక పోయెను. ఆ వ్రతమునకు వెళ్ళక పోవడమేగాకుండ నీ ప్రకారము సత్యదేవుని యొక్క పూజను గుఱించి నింద కూడా చేసిన వాఁడాయెను.

శ్లో॥ ఆపయోరంతరం హిత్వాలజ్జా మస్యతి మూఢధీః ॥
మామప్యాహూతవాన్మూఢః కింపశ్యేకాల వక్రతామ్ ॥

తా॥ ఈ బ్రాహ్మణుఁడు నేను ధనికుడను తాను దరిద్రుడను విచారణలేని బుద్ధిగలవాఁడై సిగ్గును విడనాడి నన్నుకూడా పిలచిన వాఁడాయెను. అహా ఏమికాలముయొక్క మహిమయనినిందించినవాడు.

శ్లో॥ శిరసశ్చాలనం కృత్వా స్వదేశ గమనం ప్రతి ।
ప్రేషయామాసతాన్ సర్వాన్ సైన్యాన్ ధనసమన్వితాన్ ॥

తా॥ ఈ బ్రాహ్మణుని పొగరిట్లున్న దాయని తలను పంకించి వెంటనే తనసేనలను ధనముతో కూడా తనదేశమునకు ప్రయాణము చేసెను.

శ్లో॥ కాంతార మార్గమధ్యేతు దస్యవోదదృశుర్ధనమ్ ।
తాన్హత్వా సర్వరత్నాని గృహీత్వా తదనంతరం ॥

తా॥ తర్వాత మార్గమధ్యమందున్న యడవియందు దొంగలు యీ ధనమును జూచి సేనలను కొట్టి ధనమును తీసికొని.

శ్లో॥ దుష్టబుద్ధిం ప్రిగృహ్యేథబబంధుఃకంఠపాదయోః ।
సమ్యక్సంతాడ్యతంత్యక్త్వా యయుశ్చోరాయథాగతమ్ ॥

తా॥ తర్వాత దుష్టబుద్ధిని పట్టి మెడకు కాళ్ళకు అంటకట్టిన వారై విశేషముగా దెబ్బలు కొట్టిన వారై పిమ్మట యథాస్థానమును గురించి చోరులు వెళ్ళిరి.

శ్లో॥ ఏకాకీ నిర్ధనోభూత్వా మనసేతివ్య చింతయత్ ।
సత్యపూజామదృష్ట్వాఽహ మనాదృత్యత్వరాన్వితః ।
స్వదేశ గమనం కృతవాంస్తస్మా ద్దుఖం ప్రజాయతే ।
ఇతి నిశ్చిత్య మనసా శపథం కృతవాం స్తదా ॥

